TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




బుధవారం ఫిబ్రవరి 25, 2026 | సంపుటి :01 | సంచిక :38 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,



## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

**ఆరోగ్య, బీమా పథకాలపై హర్షం సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలోతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## భారీ నష్టాల్లో సూచీలు: సెన్సెక్స్ 1069 పాయింట్లు డౌన్.. కారణాలు ఇవే



దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, కొత్త ఏఐ టూల్స్ మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,450 దిగువకు చేరాయి. మదుపర్ల సంపద రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.466 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 83,052.54 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,294.66) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,934.73 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1068.74 పాయింట్ల నష్టంతో 82,225.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 288.35 పాయింట్ల నష్టంతో 25,424.65 స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.95గా ఉంది.

2లో

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ

హైదరాబాద్: మావోయిస్టు కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ మంగళవారం తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి కూడా లొంగిపోయారు. ఈ మేరకు డీజీపీ శివధర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలను ప్రకటించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. "గత రెండేళ్లలో నలుగురు సీసీఎంలు, 16మంది ఎస్‌ఈఎంలు, 26మంది డివిజన్ కమిటీ సభ్యులు, సెక్రటరీలు.. 85 మంది ఏసీఎస్‌లు, 60 మంది పార్టీ సభ్యులు సహా మొత్తం 591 మంది జన జీవన స్రవంతిలోకి వచ్చారు. తెలంగాణలో పుట్టి, పెరిగిన 11 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారు.



2లో

## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

**బస్ టిక్కెట్ పొందే సౌకర్యం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ ,

2లో

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

- ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా
- తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'
- 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు




తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, ▶2

## లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కుట్ర

- శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి అంశంపై అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆగ్రహం
- నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్.డి.డి.బి. నివేదికలో వెల్లడి
- అసలు నెయ్యే వాడకుండా రసాయనాలతో ప్రసాదం తయారీ చేసినట్లు సిట్ నిర్ధారణ
- గత పాలకులు, టీటీడీ పాలక మండలి నిర్వాకం వల్లే ఈ ఘోర అపచారం
- హిందూ ధర్మంపై దాడి జరిగితే అందరూ ముక్తకంఠంతో ఖండించాలి
- నిబంధనలు సవరించి అనర్హ సంస్థలకు నెయ్యి కాంట్రాక్టులు కట్టబెట్టారు
- అయోధ్యకు పంపిన లడ్డూల్లోనూ కల్తీ నెయ్యి వాడకం అత్యంత దారుణం



2లో



## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

- సాగునీరు అందించిన పాపాన పోలేదు
- నత్తనడకన వరంగల్ సూపర స్పెషాలిటీ నిర్మాణం
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం
- వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు

2లో

## ఏపీలో పలువురు డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

అమరావతి: ఏపీలో పలువురు డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. మరి కొందరికి డిప్యూటీ కలెక్టర్లుగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్‌పై పోస్టింగ్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయన్నారు.

## రామ్మోహన్‌తో కిషన్‌రెడ్డి భేటీ.. విమానాశ్రయాల నిర్మాణంపై చర్చ



2లో

## అసెంబ్లీని సందర్శించిన విద్యార్థులు.. మంత్రులు, డిప్యూటీ సీఎంతో ఫొటోలు



అమృతలూరు: బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు. అసెంబ్లీ సమావేశాలు వీక్షించేలా విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే 30 మంది 9వ తరగతి విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు కె. నిరీక్షణరావు ఆధ్వర్యంలో అసెంబ్లీ సమావేశాలను వీక్షించారు. అసెంబ్లీ జరుగుతున్న తీరును విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఫొటోలు దిగారు.

# సంపాదకీయం

## రాహుల్‌కు ఎందుకీ కంటగింపు?

సమర్థ నాయకత్వం, సరైన మార్గదర్శనంతో భారత్ గత పన్నెండేళ్లుగా.. వికసిత భారతదేశ నిర్మాణం కోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంది. ప్రజల భాగస్వామ్యంతో వాటిని సాధించే దిశగా అడుగులేస్తోంది. 'ఆత్మనిర్భర' నినాదంతో దేశీయంగా మన కాళ్లమీద మనం నిలబడే విధంగా చర్యలు తీసుకుంటూ.. విదేశాలతో బలమైన సంబంధాలను ఏర్పర్చుకుంటూ.. దేశ 'బంగారు భవిష్యత్తుకు భరోసా'ను సుస్థిరం చేసుకుంటోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో.. పుష్కరకాలంగా ప్రపంచంలోని ముఖ్య దేశాలు, కీలక కూటములతో భారతదేశం వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, 27 దేశాల సమాహారమైన యూరోపియన్ యూనియన్, బ్రిటన్, ఒమన్, మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాలతో కుదుర్చుకున్న మొత్తం 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో (ఫ్టీఏ) భారత్.. ఉత్పత్తి, సేవల, వ్యవసాయ రంగాలకు మన దేశంలో పెద్దఎత్తున కొత్త మార్కెట్లకు ద్వారాలు తెరుచుకున్నాయి. గ్లోబల్ సప్లయ్ చైన్స్ పునర్వ్యవస్థీకృతమవుతున్న ఈ సమయంలో ఫ్టీఏల ద్వారా భారత్.. అంతర్జాతీయంగా అనేక దేశాలకు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామిగా నిలుస్తోంది.ఇలాంటి వ్యూహాత్మకమైన సమయంలో.. ప్రధాని మోదీ నాయకత్వంలో కుదిరిన భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం ఒక వాణిజ్య ఒప్పందంగా మాత్రమే కాకుండా.. 21వ శతాబ్దపు భారత్ అభివృద్ధి ప్రయాణంలో ఓ కీలక మైలురాయిగా నిలిచిపోనుంది. భారత్, అమెరికా ఒప్పందంపై సరైన అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ, దేశ ప్రయోజనాలను కాపాడే విషయంలో రాజీపడకుండా.. 140 కోట్ల భారతీయుల విశ్వాసాన్ని సంపాదించుకున్న ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను సహించలేక, చేస్తోన్న మంచి పనులను.. అబద్ధాలతో, అసందర్భంగా కాంగ్రెస్ పార్టీ గుడ్డిగా వ్యతిరేకించడమే పనిగా పెట్టుకుంది.భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని మూడు ప్రధాన కోణాల్లో అర్థం చేసుకోవాలి. మొదటిది.. సాంకేతికతను ఇచ్చిపుచ్చుకోవడం, రెండోది.. పెట్టుబడుల విస్తరణ, మూడోది.. గ్లోబల్ వ్యాల్యూ చెయిన్‌లో భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం, ఇవి ప్రధాన లక్ష్యాలుగా కార్యాచరణ ఏర్పాటు చేసుకున్నాం. ప్రపంచంలో అతిపెద్ద మార్కెట్‌గా, సేవల కేంద్రంగా భారత్ ఎదిగింది. ఇప్పుడు.. ఉత్తమ సాంకేతికత తయారీ, డిజైన్‌లకు కేంద్రంగా మారేందుకు ఈ ఒప్పందం కీలకంగా మారనుంది. సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ, డిఫెన్స్, స్పేస్, సైబర్ సెక్యూరిటీ లాంటి అనేక రంగాల్లో మనం మరింత పురోగతి సాధించేందుకు వీలుపడనుంది. ఈ సాంకేతికత ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా.. అత్యాధునిక పరిజ్ఞానం భారతదేశానికి అందుబాటులోకి వస్తుంది. మన ఇంజనీర్లు, మన స్టార్టప్‌లకు ప్రపంచస్థాయి ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం లభిస్తుంది. దీని కారణంగా.. టెక్నాలజీ దిగుమతిదారుగా ఉన్న భారతదేశం.. ఇకపై గ్లోబల్ స్టాండర్డ్ టెక్నాలజీని ఎగుమతి చేయనుంది.దేశ రాజధాని నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ఓ స్పష్టమైన, సానుకూలమైన ప్రభావాన్ని చూపించే భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందంపై విపక్షనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు.. రైతులు, ఎగుమతిదారుల్లో అనవసర అనుమానాలను కలిగించేందుకు చేసిన కుటిల ప్రయత్నమే. రోజురోజుకూ దేశ రాజకీయాల్లో అస్తిత్వాన్ని కోల్పోతున్న రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ.. నెగటివ్ రాజకీయాల ద్వారా ప్రజల్లో అశాంతిని, రేకెత్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. పదేళ్ల యూపీఏ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజలు ఆగ్రహించి ఆ ప్రభుత్వాన్ని గద్దెదించితే.. ఈ పన్నెండేళ్లలో తమ కళ్లముందు జరుగుతున్న పురోగతికి అదే ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తుండటంతో రాహుల్ జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే.. అవకాశం చిక్కినపుడల్లా అబద్ధాలతో ప్రజలను ప్రభుత్వంపై రెచ్చగొట్టేలా దుష్ప్రచారం చేస్తున్నారు.ప్రస్తుతం భారత్ రూ.4 లక్షల కోట్ల విలువైన వస్త్రాలను వివిధ దేశాలకు ఎగుమతి చేస్తోంది. 38 అభివృద్ధి చెందిన దేశాల పరిధిలోని 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఫ్టీఏం) ద్వారా.. ఈ ఎగుమతులు మరో పదిరెట్లకు పైగా పెరిగి.. రూ.45 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ మార్కెట్‌కు అవకాశాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అమెరికా దాదాపు రూ.10 లక్షలకోట్ల వస్త్రాలను దిగుమతి చేసుకుంటోంది. ఇందులో భారతదేశం నుంచే దాదాపు 10శాతం వస్త్రాలు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. ఈ కొత్త ఫ్టీఏ తర్వాత మన ఎగుమతులు మరింత పెరగనున్నాయి. ఈ పరిస్థితులకు తగ్గట్లుగా.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 7 మెగా టెక్స్‌టైల్ పార్కులను అభివృద్ధి చేస్తోంది. ఇందులో ఒకటి తెలంగాణలోని వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పేరుతో డెవలప్ అవుతోంది. ఇలాంటి ప్రాజెక్టులు అమెరికా మార్కెట్‌తో అనుసంధానమైతే వేలాది యువతకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. దీనివల్ల తెలంగాణలోని చేనేత కార్మికులకు కూడా పెద్దమొత్తంలో లబ్ధి చేకూరనుంది. ఇది ఒక్క వస్త్ర పరిశ్రమ గురించిన ప్రస్తావన మాత్రమే. వివిధ పరిశ్రమలతో తెలంగాణకు మరింత ప్రయోజనం చేకూరడం ఖాయం. వస్త్ర పరిశ్రమ పెరిగితే.. పత్తి ఉత్పత్తికి కూడా డిమాండ్ పెరుగుతుంది. దీని ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుంది. ఇది ఒక చైన్ ప్రాసెస్.కానీ, రాహుల్‌గాంధీ మాత్రం దీనికి భిన్నమైన, అర్థంలేని వాదనతో దేశ వస్త్ర పరిశ్రమ ఎగుమతిదారులను, పత్తి డిమాండ్ తగ్గుతుందని రైతులను భయపెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అనేక అంశాల్లో రాజీపడిన సంగతి మనందరికీ తెలుసు. 2013లో బాలి దీవిలో జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (ఔటీూ) మంత్రివర్గ సమావేశంలో ధాన్యం, పత్తిపై కనీస మద్దతు ధర (మీస్సా) వ్యవస్థను 2017 నాటికి రద్దు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించింది. అనంతరం నరేంద్రమోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే 'ఆహార భద్రత'ను దృష్టిలో ఉంచుకుని.. అభివృద్ధి చెందుతున్న దేశాల పబ్లిక్ స్టాక్‌హోల్డింగ్ కార్యక్రమాలను WTO సవాలు చేయకూడదని ఒప్పందం కుదిరింది.

## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్‌ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ – ప్యూర్ – రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది.మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది.అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో టిజీఎస్ ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్ , వెంకన్న, ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప , సిటీఎం శ్రీదేవి సిఈ(ఐటి) శ్ శ్రీదేవి,హైదరాబాద్ , రంగారెడ్డి ఆర్ఎం లు సుధాపరిమళ , శ్రీలత పలువురు అధికారులు పాల్గొన్నారు

## రామ్మోహన్‌తో కిషన్‌రెడ్డి భేటీ.. విమానాశ్రయాల నిర్మాణంపై చర్చ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి, వివిధ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. వరంగల్, ఆదిలాబాద్, పెద్దపల్లిలో విమానాశ్రయ ప్రాజెక్టులు, రాష్ట్రంలో ప్రతిపాదిత, పనులు జరుగుతున్న విమానాశ్రయ ప్రాజెక్టులపై చర్చించారు. ప్రాజెక్టుల పూర్తికి తీసుకోవాల్సిన చర్యలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంపై మంత్రులు సమీక్షించారు. పరిపాలన, సాంకేతిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.వరంగల్ విమానాశ్రయం కోసం 9,533 ఎకరాలు అందుబాటులోకి వచ్చిందని అధికారులు వివరించారు. 2,500 మీటర్ల రన్‌వే నిర్మించనున్నట్లు తెలిపారు. డిజైన్, స్కోప్ ఆఫ్ వర్క్, డీపీఆర్ ఖరారు ప్రక్రియ తుదిదశలో ఉందని అధికారులు మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. జూన్‌లో శంకుస్థాపనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి భూసేకరణ ఇంకా ప్రారంభం కాలేదని, రన్‌వేకు రక్షణశాఖ భూములు వినియోగించనున్నామని తెలిపారు. విమానయాన, రక్షణ శాఖలు విధివిధానాలు ఖరారు చేస్తాయన్నారు. పెద్దపల్లిలో విమానాశ్రయం నిర్మాణానికి 980 ఎకరాలు గుర్తించామని, దీనికి సంబంధించి ఫీజిబిలిటీ స్టడీ జరుగుతోందని ఏఏఐ ఛైర్మన్ వివరించారు.

## లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కుట్ర

మొదటిపేజీ తరువాయి

భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడటం అత్యంత తీవ్రమైన నేరమని, ఈ పాపానికి ఒడిగట్టిన దోషులను కూటమి ప్రభుత్వం కచ్చితంగా శిక్షిస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో లడ్డూ కల్తీ వ్యవహారంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు గత పాలకులు ప్రణాళికాబద్ధంగా కుట్ర చేశారని విమర్శించారు. నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు నివేదికలో నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని తేలితే, సిట్ విచారణలో అసలు నెయ్యే లేదని, పామాయిల్, ఇతర రసాయనాలతో దానిని తయారు చేశారని తేలిందన్నారు. అరాచకాల్లోనూ నూతన ఆవిష్కరణలు చేయడం ఒక్క గత పాలకులకే సాధ్యమైందని ఎద్దేవా చేశారు.

గత టీటీడీ పాలక మండలి చేసిన తప్పులకు వారే జవాబుదారీ అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. నిబంధనలను తమకు నచ్చిన విధంగా సవరించి అర్హత లేని సంస్థలకు కాంట్రాక్టులు ఇచ్చారని ఆరోపించారు. నెయ్యి సరఫరా సంస్థ వార్షిక టర్నోవర్ ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, డెయిరీ రంగంలో అనుభవం, వెన్న తయారీ సామర్థ్యం వంటి కీలక నిబంధనలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. దీనివల్ల 2020-2023 మధ్య కాలంలో సుమారు 20.10 కోట్ల లడ్డూలను నకిలీ నెయ్యితో తయారు చేసి భక్తులకు విక్రయించారని టీటీడీ రికార్డులు చెబుతున్నాయన్నారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూల్లోనూ కల్తీ నెయ్యి వాడటం సిగ్గుచేటన్నారు.

హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు భాష, కులం, ప్రాంతాలకు అతీతంగా స్పందించకపోతే ఈ అరాచకాలు ఆగవని ఆయన హెచ్చరించారు. ఇతర మతాల విషయంలో ఇలాంటివి జరిగితే దేశం గగ్గోలు పెట్టేదని, హిందువుల విషయంలో మాత్రం చులకన భావం ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో 11 కోట్ల మంది భక్తులకు రసాయనాలతో కూడిన ప్రసాదాన్ని పంపిణీ చేసి, మళ్లీ తప్పు చేయలేదని వాదించడం దారుణమన్నారు. భగవంతుడి సొత్తును దోచుకునే వారి తరాలు నాశనం అవుతాయని, చేసిన తప్పుకు బాధ్యులైన వారు పశ్చాత్తాపపడాల్సిందేనని స్పష్టం చేశారు.

శ్రీకృష్ణదేవరాయల అముక్తమాల్యదలోని పద్యాన్ని ఉటంకిస్తూ.. దేవాలయాల్లో ధనాశ గలవారిని నియమిస్తే రాజ్యం నాశనమవుతుందని పవన్ కళ్యాణ్ వివరించారు. గత ప్రభుత్వ హయాంలో 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి వాడారని సిట్ చార్జ్ షీట్ లో పేర్కొందని, 36 మందిని నిందితులుగా తేల్చిందని చెప్పారు. భగవంతుడి సేవలో నిస్వార్థపరులు ఉండాలి తప్ప, దోచుకునే వారు కాదన్నారు. ఈ మహా అపచారానికి పాల్పడిన ప్రతి ఒక్కరికీ శిక్ష పడి తీరుతుందని, భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని సభ సాక్షిగా హామీ ఇచ్చారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ

మొదటిపేజీ తరువాయి

వాళ్లలో కొంతమంది మాతో చర్చలు జరుపుతున్నారు. త్వరలోనే వారు కూడా బయటకు వస్తారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఎంతో మంది మావోయిస్టులు అజ్ఞాతాన్ని వీడి జన జీవన స్రవంతిలోకి వస్తున్నారు. అలా వచ్చిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రివార్డులు, పునరావాస ప్రయోజనాలు వెంటనే అందిస్తాం"

"మావోయిస్టుల లొంగుబాటులో కీలకంగా వ్యవహరించిన స్పెషల్ ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి, ఆమె టీమ్‌నకు నా అభినందనలు. ఐడీజీ ఇంటెలిజెన్స్ విజయ్‌కుమార్‌ను కూడా అభినందిస్తున్నా" అని తెలిపారు. ఈ సందర్భంగా దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిల స్వస్థలం, విద్యాభ్యాసం, మావోయిస్టులుగా వారి ప్రయాణాన్ని డీజీపీ వివరించారు. జన జీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టుల హక్కుల కాపాడేందుకు ప్రయత్నిస్తామని అవసరమైతే వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డు వేస్తామని డీజీపీ పునరుద్ఘాటించారు.

లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస ప్రయోజనాలివే!

తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం...

తిపిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ: సెంట్రల్ కమిటీ సభ్యుడు (జజవీ) పొలిట్‌బ్యూరో సభ్యుడు (ాదీవీ)పై రూ. 25,00,000/- (ఇరవై ఐదు లక్షలు) నగదు బహుమతి.

మల్ల రాజి రెడ్డి ఎలియాస్ సంగ్రామ్: సెంట్రల్ కమిటీ సభ్యుడు (జజవీ)పై రూ.25,00,000/- (ఇరవై ఐదు లక్షలు) నగదు బహుమతి.


బడే చొక్కా రావు ఎలియాస్ దామోదర్: స్టేట్ కమిటీ సభ్యుడు (ాజవీ)పై రూ.20,00,000/- (ఇరవై లక్షలు) నగదు బహుమతి.

నూనె నర్సింహ రెడ్డి ఎలియాస్ గంగన్న: స్టేట్ కమిటీ సభ్యుడు (ాజవీ)పై రూ.20,00,000/- (ఇరవై లక్షలు) నగదు బహుమతి.

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల పునరావాస పథకం ప్రకారం, వీరికి లభించే మొత్తం రూ. 90,00,000/-(తొంభై లక్షలు) నగదు బహుమతిని డిమాండ్ డ్రాఫ్టు/చెక్కుల రూపంలో చెల్లించనున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ, తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం వీరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే అందిస్తారు.

## భారీ నష్టాల్లో సూచీలు: సెన్సెక్స్ 1069 పాయింట్లు డౌన్.. కారణాలు ఇవే

మొదటిపేజీ తరువాయి



సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.38 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5173 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

ప్రధాన కారణాలు ఇవే..

ప్రముఖ ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్ క్లాడ్ కోడ్ అనే కొత్త టూల్‌ను విడుదల చేసింది. దీనిద్వారా పాతకాలపు ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అయిన జూదీూా కోడ్‌ను చాలా వేగంగా, తక్కువ ఖర్చుతో ఆధునీకరించవచ్చని ఆ సంస్థ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకులు, ప్రభుత్వాలు, ఇన్సూరెన్స్ సంస్థలు వాడే ఐబీఎం మెయిన్‌ఫ్రేమ్ కంప్యూటర్లలో అత్యధికంగా ఈ లాంగ్వేజ్‌నే ఉపయోగిస్తారు. ఈ సిస్టమ్స్‌ను అప్‌డేట్ చేయడం ఐబీఎంకు ఒక ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. ఆంత్రోపిక్ ప్రకటన వల్ల ఐబీఎం వ్యాపారంపై ప్రభావం పడుతుందన్న ఆందోళన వ్యక్తమైంది. దీంతో ఒక్కరోజే ఆ కంపెనీ షేర్లు 13 శాతానికి పైగా కుంగాయి. 26 ఏళ్లలో ఎన్నడూ లేని స్థాయిలో ఐబీఎం నష్టాన్ని చవిచూసింది.

ఐటీ రంగంలో వస్తున్న ఈ మార్పులు భారతీయ ఐటీ కంపెనీలపైనా ప్రభావం పడింది. ఐటీ దిగ్గజాలైన ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి.

సుంకాల విషయంలో అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అలుసుగా తీసుకుని ఏ దేశమైనా ఆటలాడాలని చూస్తే భారీ టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో మరోసారి టారిఫ్ భయాలు నెలకొన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ భయాలు కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

భారతీయ వెలుగు

బుధవారం ఫిబ్రవరి 25, 2026

# పదవ తరగతి పరీక్షలు పక్కడ్బందిగా నిర్వహించండి

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:24,**
రాష్ట్ర వ్యాప్తంగా జరగ భోయే ఎగ్జామ్స్ ను, జిల్లా లో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిండెంట్స్ పూర్తి బాద్యత వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం ఐడిఓసి సమావేశం హాలు నందు విద్యా శాఖ అధ్వర్యంలో చీఫ్ సూపరిండెంట్స్, మండలాల విద్యాదికారులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 14.03.2026 నుండి ప్రారంభం అవుతాయని, ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని, జిల్లా లో 69 పరీక్ష సెంటర్ లు ఏర్పాటు చేయడం జరుగిందని, ఉదయం 9:30 నుండి మద్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, విద్యార్థులందరూ వారి వారి హాల్ టికెట్లు సరిచూసుకోవాల్సిందని, విద్యార్థులందరూ పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగానే సందర్శించి, ప్రతిరోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి




చేరుకోవాల్సిందిగా సూచించారు. విద్యార్థులు పరీక్షలను నిర్వహించే అధికారులు సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు, సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లో తీసుకు రాకూడదని సూచించారు. పరీక్ష కేంద్రంలో పరిసరాల్లో సెల్ ఫోన్ లు పూర్తిగా నిషేదించినట్లుగా తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు మొత్తం 13579 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎక్కడ కూడా చిన్న సమస్య రాకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెళ్లాలని, పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు ఎవరిని కూడా పరీక్ష హాలు లోకి అనుమతించరాదని, మాస్ కాపీయింగ్ కు అవకాశం



ఇవ్వరాదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. పదవ తరగతి పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఈఓ రేణుకాదేవి, రామ్ రెడ్డి ఏసిజిఇ, మండల విద్యాదికారులు, ప్రదానోపాద్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణను ఆపాలి: ఉదయగిరి కార్మికుల గర్జన.




**భారతీయ వెలుగు/శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**
రాష్ట్రంలోని 12 ఆర్టీసీ డిపోలను "పినాకిల్" అనే ప్రైవేట్ సంస్థకు అప్పగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ నెల్లూరు జిల్లా ఉదయగిరి ఆర్టీసీ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ (జేూజ) నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే తన ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

– ప్రధాన డిమాండ్లు:

నెల్లూరు–2 డిపో రక్షణ: నెల్లూరు–2 డిపోను ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలి.

బదిలీలు ఆపాలి: అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను ఇతర డిపోలకు బలవంతంగా బదిలీ చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.

సర్క్యులర్ అమలు: పెండింగ్‌లో ఉన్న 1/2019 సర్క్యులర్ ను తక్షణమే అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలి.

ప్రభుత్వం మొండివైఖరి వీడకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు.

# సీసీ షరాఫ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్లో... రూ.95 వేలకే మోకాలి కీలు మార్పిడి శస్త్ర చికిత్స

**– ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని**

**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 24:**
పేద రోగులకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కాచిగూడలోని సీసీ షరాఫ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ నిరంతరం కృషి చేస్తోందని ట్రస్టీ ఎన్.సుకుమార్, జనరల్ మేనేజ ర్లు ఏ. సోమారెడ్డి, కే.శేషాద్రి, పి. ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. మంగ ళవారం కాచిగూడలోని హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్స్ డాక్టర్ శశిధరన్, డాక్టర్ జి. ప్రతాప్ రెడ్డి, డాక్టర్ గోవింద్ గాంధీ లతో కలిసి వారు మాట్లాడారు. హాస్పిటల్లో మోకాలి కీలు మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకునే పేద రోగులకు నందిని రమేష్ గాంధీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.50 వేలు సబ్సిడిగా అందిస్తున్నట్లు వా రు తెలిపారు. ఇతర కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.2లక్షల వరకు అయ్యే ఖర్చును సీసీ షరాఫ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్లో మోకాలి కీలు






మార్పిడి శస్త్ర చికిత్సకు రూ.1,45,000 వరకు ఖర్చు అవుతుందని, అందులో ట్రస్ట్ ద్వారా రూ.50వేలు చెల్లిస్తుండటంతో ప్రత్యేక ప్యాకేజీతో రూ. 95 వేలకే మోకాలికీలు మార్పిడి శస్త్ర చికిత్స పూర్తవుతుందని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించదని స్పష్టం చేశారు. అదేవిధంగా అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఆరోగ్య బీమా సదుపాయం ఉన్న వారు, సి.జీ.హెచ్.ఎస్ ఉద్యోగులు ఈ సదుపా యాన్ని వినియోగించుకోగలరని తెలిపా రు. అమెరికా టెక్నాల జీతో చేయబడిన ఇంప్లాంట్ ఉపయోగిస్తూ అనుభవజ్ఞు లైన ఆర్థోపె డిక్ వైద్యులచే శస్త్ర చికిత్సలు చే యడం జరుగుతుందన్నారు. చికి త్సా విధానంలో ఏలాంటి మార్పు ఉండదని, అన్ని కార్పొరేట్ ఆసు పత్రుల్లో అందుతున్న మాదిరిగానే ఇక్కడ వైద్య సేవలు అందుతాయ ని వారు పేర్కొన్నారు. శస్త్ర చికిత్స అనంతరం రెండో రోజు నడిపించ డం జరుగుతుందని, మూడో రోజు డిస్ ఛార్జ్ చేస్తామని తెలిపారు. రెండు వారాల తరువాత పనులను యదావిధిగా చేసుకునే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు వాట్సాప్ నెంబర్: 799 5273377 ద్వారా సంప్రదించ వచ్చునని వారు సూచించారు.

# కుమ్మెర జాతరలో రెండు నెలల పసికందు మృతి పై.. దోషులను వెంటనే అరెస్టు చేయాలి

**శివసేన పార్టీ (యూబీటీ)గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గణేష్ గౌటే**

**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 24:**
కుమ్మెర జాతరలో రెండు నెలల పసికందు మృతి పై.. దోషులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని శివసేన పార్టీ (యూబీటీ)గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గణేష్ గౌటే డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర లో



బాధిత కుటుంబాన్నీ ఆయన పరామర్శించారు. రెండు నెలల పసిపాపని తొక్కి చంపిన భార్య భర్తల్ని కొట్టిన వారి మీద ఇంతవరకు కేసులు బుక్ చేయకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు. వారి పైన వెంటనే కేసులు బుక్ చేసి అరెస్టు చేయాలని శివసేన పార్టీ రాష్ట్ర శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. చిన్నారి మరణానికి కారణమైన వారి పైన ఇంతవరకు చెట్టరీత్యా చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన, పోలీస్ యంత్రాంగం పైన ఉందని అన్నారు.

# బాన్సువాడ ఘటనపై తక్షణ న్యాయ చర్యలు తీసుకోవాలి

**– హై లెవెల్ ఎంక్వైరీ చేపట్టాలి**

**అఖిల భారత హిందూ మహాసభ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డమీది కల్యాణ్ గౌడ్ డిమాండ్**

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 24:**
బాన్సువాడ పట్టణంలో భక్తి గీతాల విషయంలో ప్రారంభమైన చిన్న వివాదం సామూహిక అల్లర్లకు దారితీసి ప్రజల ఇళ్లపై రాళ్ల దాడులు జరగడం, పోలీసు సిబ్బందికి గాయాలు కావడం రాష్ట్ర శాంతి భద్రతలకు తీవ్రమైన హెచ్చరికగా భావిస్తున్నామని అఖిల భారత హిందూ మహాసభ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డమీది కల్యాణ్ గౌడ్ అన్నారు. ఒక సాధారణ ఘటన ఇంత పెద్ద ఉద్రిక్తతకు దారితీయడం వెనుక ఉన్న పరిస్థితులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన ఒక ప్రకటనలో



డిమాండ్ చేశారు. చిన్న వివాదం పెద్ద గుంపులుగా మారి అల్లర్లకు దారితీస్తే అది చట్టవ్యతిరేక సమూహంగా పరిగణించబడుతుందని ఆయన పేర్కొన్నారు. బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే హై లెవెల్ మేజిస్ట్రియల్ లేదా జ్యుడీషియల్ ఎంక్వైరీ ఏర్పాటు చేయాలని, సీసీటీవీ ఫుటేజ్ పూర్తి విశ్లేషణ చేయాలని,
ముందస్తు ప్రణాళిక లేదా కుట్ర కోణంలో దర్యాప్తు జరపాలని కోరారు.బాధిత కుటుంబాలకు భద్రత కల్పించాలని, ఆస్తి నష్టం పరిహారం వెంటనే చెల్లించాలని అన్నారు.
రాష్ట్రంలో ఎవరైనా పౌరుల మత స్వేచ్ఛ, ప్రాణ భద్రతకు హాని కలిగితే అది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. చట్టపరమైన హక్కుల పరిరక్షణలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయమని తెలిపారు. శాంతి, సామరస్యమే మా లక్ష్యం. కానీ చట్టబద్ధమైన న్యాయం జరిగితేనే శాంతి నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత ప్రాముఖ్యతతో పరిగణించి తక్షణ చర్యలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# పి జె ఆర్ నగర్ ఫేస్టివలో త్రాగునీరు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి...

**మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కు వినతి...**



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేస్ 2 లో త్రాగు నీరు డ్రైనేజీ లైన్స్ కు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఇందుకుగాను సానుకూలంగా స్పందించిన వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో మాట్లాడుతూ సమస్యలను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజు గౌడ్, అనిత, రోహిణి, కల్పన, అంజమ్మ, కళావతి, శేఖర్, శ్రీనివాస్, సంపత్, యోశోద, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

# మూట్ ట్రైబ్యునల్ పోటీల ద్వారా వృత్తి నైపుణ్యాల అభివృద్ధి

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 24:**
మూట్ ట్రిబ్యునల్ పోటీలు నిర్వహించడం ద్వారా వృత్తి నైపుణ్యాల అభివృద్ధి, జ్ఞాన విస్తరణ మరియు ప్రాక్టికల్ లెర్నింగ్ పట్ల తమ నిబద్ధతను మరొకసారి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ చాటుకుంది. అత్యుత్తమ న్యాయ పరిశోధన, వ్రాతపూర్వక సమర్పణలు మరియు వక్తృత్వ నైపుణ్యాలను యువ ఛార్టర్డ్ అకౌంటెంట్ లు, న్యాయ న్యాయవాదులు కోసం హైదరాబాద్ అబిడ్స్ ఓ హోటల్ లో తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ మూట్ ట్రిబ్యునల్ పోటీలు మంగళవారం ఘనంగా ముగిసాయి. మూట్ ట్రిబ్యునల్ పోటీలలో పాల్గొన్న యువ ఛార్టర్డ్ అకౌంటెంట్ లు , న్యాయ న్యాయవాదులు నిజమైన ట్రిబ్యునల్ విచారణలను అనుకరించే విధంగా తమ వాదనలు వినిపించి, ప్రాక్టికల్ అడ్వకసీ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సభ్యుల




నుండి మరియు సీనియర్ ప్రొఫెషనల్స్ నుండి విశేష స్పందన మరియు ప్రశంసలు అందుకుంది. ఈ మూట్ ట్రిబ్యునల్ పోటీల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ఇన్కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ ( ఐటిఏటి) హైదరాబాద్ జోన్ ఉపాధ్యక్షులు డి. మన్మోహన్, ఐటిఏటి మాజీ అకౌంట్ మెంబర్ బి.రామకోటయ్య లు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువ ఛార్టర్డ్ అకౌంటెంట్ లు , న్యాయ న్యాయవాదులు పెరుగుతున్న పోటీ మరియు సంక్లిష్టతలో విజయం సాధించడానికి అవసరమైన సాధనాలు మరియు నైపుణ్యాలతో వారిని సన్నద్ధం చేయడంలో మూట్ కోర్టు పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు సీఏ చంద్రశేఖర్ వేముల మాట్లాడుతూ ఈ ట్రిబ్యునల్ మూట్ కోర్ట్ నిర్వహించడం వెనుక ఉద్దేశ్యం పన్ను చట్టం యొక్క ప్రత్యేక రంగంలో చర్చలను ప్రోత్సహించడం మరియు నిరంతరం అభివృద్ధి చెందుతున్న పన్నుల రంగంలో యువ ఛార్టర్డ్ అకౌంటెంట్ లు , న్యాయ న్యాయవాదుల ఆసక్తిని పెంపొందించడం కోసం అన్నారు. అసోసియేషన్ సలహాదారు సీఏ రామ్‌దేవ్ భుటాడా మాట్లాడుతూ ప్రకాశవంతమైన మరియు అత్యంత చురుకైన యువ ఛార్టర్డ్ అకౌంటెంట్ లు , న్యాయ న్యాయవాదులు ఒకచోట చేర్చడానికి, సంక్లిష్టమైన పన్ను చట్ట సమస్యలను విశ్లేషించడానికి, లోతైన న్యాయ పరిశోధనలను నిర్వహించడానికి తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ప్రతి ఏటా నిర్వహిస్తుందని తెలిపారు. పోటీల నిర్వహణ కమిటీ ఛైర్మన్ సీఏ అమృత్ కుమార్ కోట మాట్లాడుతూ 5వ మూట్ ట్రిబ్యునల్ పోటీలను సమర్థవంతంగా సమన్వయం చేసి విజయవంతం చేసినందుకు , కన్వీనర్ సీఏ పంకజ్ సంచేటి, కో–కన్వీనర్స్ సీఏ లీలా కృష్ణ మోహన్ కోట, సీఏ ప్రవల్లిక వేముల లను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సీఏ ఆశిష్ జోషి గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు సీఏ పి.వి. నారాయణ రావు , సీఏ ప్రకాష్ చోక్డా, సీఏ శైలేంద్ర శర్మ , సీఏ హితేష్ జైన్ (ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్), సీఏ రమణ రెడ్డి, సీఏ అజయ్ వాల్వే , సీఏ ఎస్.బి. కబ్రా, సీఏ సతీష్ మైలవరపు , సీఏ బొజ్జ మధుసూదన్, అడ్వొకేట్ సోమేశ్వర్ నెమ్మాని తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావుకు అభినందనలు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు పంచాయతీరాజ్ శాఖలో డిప్యూటీ సి.ఇ. ఓ గా పదోన్నది పొందిన సందర్భంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి.కృష్ణయాదవ్, తెలంగాణ ప్రొహిబిషన్, ఎక్సైజ్ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.లక్ష్మణ్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టి.జి.ఓ ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్, సహా అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డా.రామారావు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# పంట గిజలకు గిట్టుబాటు రాధాయే - కొనుగోలు కేంద్రంలో అమ్మితే టైమ్ కి పైసలియ్యరు

**- మొక్క జొన్నల కాడ సర్కార్ రైతులకు 10 కోట్లు బాకీ**
**- తెలంగాణ లో కిలో కందులు కొనుగోలు చేయని ప్రభుత్వం**

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:24,**
రైతన్నలు అరుగాలం రాత్రి - పగలనక కష్టపడి పండించిన పంట గింజలను ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇచ్చి కొనటామని చెప్పుకోవడమే తప్పా క్షేత్ర స్థాయిలో జరగడం లేదనేది నగ్న సత్యమని తేలిపోయింది. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని అదృష్టవశాత్తు వచ్చిన పంట ఉత్పత్తి ధాన్యాన్ని మార్కెట్టుకు తరలించిన రైతన్నలకు చేదు అనుభవాలె మిగులుతున్నాయి. మద్దతు ధర ఇస్తామని కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు నడిపే నాయకులు చెప్పే మాటలు నీటి మురలుగా మిగులుతున్నాయి. మద్దతు ధర అమలు చేసింట్లు ప్రకటనలు నమ్మిన రైతులు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు వెళదామని ఏదిరి చూస్తే పంట చేతికి వచ్చి సీజన్ గడిచిపోతుంది. అప్పటికే సన్నచిన్న కారు రైతులు ఎకరం రెండే కరాలు ఉన్నవారు. ఉత్పత్తులు భద్రపర్చేందుకు నివాస గృహల్లో స్థలము లేక అందుబాటులో ప్రభుత్వం గోదాములు లేని కారణంగా పొలం నుండి



నేరుగా మార్కెట్ కు తరలించి అమ్ముకోవడమే ఆనాయితీగా వస్తున్న తంతూ... అని చెప్పుకోవాలి. మార్కెట్ అధికారులు కొనకపోవడం తో మధ్య ధలారులను ఆశ్రహిస్తూ తక్కువ ధరకే అమ్ముకుంటూ నష్టపోవడం జరుగుతుంది. ధళారులు ప్రజా ప్రతినిధులు గొప్యత ఒప్పందం తోనే జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయి. వికారాబాద్ జిల్లా రైతులు పండించిన కందుల పంట ఈ ప్రాంతంలో ప్రధానమైనది. ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్‌కు రూ. 8,000 మద్దతు ధర ప్రకటించింది కానీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. జనవరి ప్రారంభంలో సీజన్ మొదలై నెల రోజుల్లో అమ్మకాలు ముగుస్తాయి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేకపోవడంతో చిన్న, సన్నకారు రైతులు దళారులపై ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా నాపేడ్ ప్రాంతంలో రైతులు పండించిన కందులను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు చేస్తామని జనవరి 27న అధికారులు ప్రకటించారు. అప్పటికే కందులు మధ్య దలారుల హస్త గతం అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా వికారాబాద్, మర్పల్లి, తాండూర్, పరిగి, కొడంగల్, దారూర్, పూడూర్ మండలాల్లో మొత్తం ఏడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని మార్క్ పేడ్ అధికారులు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రకటనకు నెల రోజులు గడిచినా ఇప్పటివరకు ఒక్క కేంద్రం కూడా ప్రారంభం కాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో తమ పంటను మార్కెట్‌లోనే విక్రయించాల్సి వస్తోందని చెబుతున్నారు. ప్రకటనకు ముందు కందుల ధర క్వింటాల్‌కు రూ. 7,000 నుండి రూ. 7,200 వరకు ఉండగా, ప్రభుత్వం రూ. 8,000కు కొనుగోలు చేస్తామని ప్రకటించిన తర్వాత మార్కెట్‌లో దళారులు అదే ధరను ప్రచారం చేస్తూ కొనుగోళ్లు ప్రారంభించారు. పెద్ద రైతుల వద్ద రూ. 8,000 చెల్లిస్తున్న దళారులు, చిన్న రైతుల వద్ద మాత్రం రూ. 7,000 నుండి 7,200కే కొనుగోలు చేస్తున్నారు. "ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అమలు కాలేకపోవడంతో మేము నష్టపోతున్నాం. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రూ. 8,000కు కందులు కొనుగోలు చేయాలి. దళారుల నుంచి చిన్న రైతులను కాపాడాలి" అని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి ప్రకటించిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని జిల్లావ్యాప్తంగా రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సీజన్ లో మొక్క జొన్న పంటను కొనుగోలు కేంద్రాలకు అమ్మితే జిల్లాలో సుమారుగా 65 కోట్ల రూపాయలు వ్యాపారం జరిగింది. నెలలు గడుస్తున్న అమ్మిన పంటకు డబ్బులు ప్రభుత్వం చెల్లించకపోవడం తో రైతులు నిరాశలో ఉన్నారు. తక్కువ ధరకు కొన్న మధ్య దళారులు వెంటనే పట్టీల చేసి డబ్బులు చెల్లెస్తున్నారని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే నెలల తరభడి డబ్బుల కోసం ఎదురు చూపులు చూడటం వంటి సంఘటనలను దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రభుత్వం ఆలస్యంగా నెలకొలిపే కొనుగోలు కేంద్రాలవైపు కన్నెత్తి చూడటం లేదు అనే ప్రచారం జరుగుతోంది.

**మార్కెట్ కమిటీ జిల్లా మేనేజర్ మినా వివరణ :-**
కందుల కొనుగోలు విషయమై జిల్లా మార్కెట్ కమిటీ మేనేజర్ మినా ను వివరణ కోరగా... రైతులు పండించిన పంట ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొంటున్నామని,ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి సీజన్ వారీగా కొంటున్నట్లు తెలిపారు. మొక్క జొన్న పంటను రైతుల నుండి కొనుగోలు చేశామని, క్రమంపద్ధతిలో రైతులకు డబ్బులు చెల్లెస్తున్నట్లు తెలిపారు. మొక్క జొన్నల రైతులకు సుమారుగా పది కోట్లు బిల్లులు చెల్లించాల్సి ఉందని అన్నారు. కందుల కొనుగోలు కేంద్రాలు 5 ప్రారంభిస్తే రైతులు ఓపెన్ మార్కెట్ లో అమ్ము కుంటున్నారని తాము ప్రారంభించిన కేంద్రాలకు రావడం లేదని, మద్దతు ధర కంటే రైతులు ఓపెన్ మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ము కుంటున్నారని వివరణ ఇచ్చారు.

# ఇంటర్మీడియట్, పది పరీక్షలు నిర్వహణ పక్కడ్బంది ఏర్పాట్లు చేయండి

**- సీ.ఎస్ రామకృష్ణారావు ఆదేశం**

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:24,**
రాష్ట్రము లోనీ అన్ని జిల్లాల పరుదుల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అన్ని జిల్లాల కలెక్టర్లతో, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వికారాబాద్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ సుదీర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అడిషనల్ ఎస్ పి రాము నాయక్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీ.ఎస్ రామకృష్ణారావు సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు అవి చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను సీఎస్ దృష్టికి తెచ్చారు. ఈ నెల





(ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మొత్తం 16400 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 13579 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని, 144 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఎలాంటిలోటు పాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామని వివరించారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని సూచించామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకున్నామని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని అవగాహన కల్పించామని అన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్ విద్యాధికారి శంకర్ నాయక్, డీఈఓ రేణుకా దేవి, డీపీఓ జయసుధ, ఆర్టిసి ఆర్.ఎం నమ్రత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి కృషి... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. గతవారం గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన సీఎం కప్పు కరాటే పోటీల్లో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు గోల్డ్ మెడల్ ఒకరు బ్రాంజ్ మెడల్ సాధించారు. అండర్ 17 విభాగంలో మహమ్మద్ జుబేర్ 55 కిలోలు , 18 ప్లస్ విభాగంలో సిహెచ్. సంజయ్ 60 కేజీలు గోల్డ్ మోడల్స్ 18 ప్లస్ విభాగంలో బిహెచ్.నమ్రత 61 కేజీ లో బ్రాంచ్ మెడల్ సాధించారు. విజేతలైన వారు మంగళవారం బండి రమేష్ ని హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో కరాటే మహిళల ఆత్మ రక్షణ తో పాటు పురుషులకు స్వీయ రక్షణలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి కబాడీ కరాటే తో పాటు ఇతర ఆటలు ఆడటం ద్వారా మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం నగదు బహుమతి సైతం అందజేసింది అన్నారు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చిన స్థానికుడు అబ్దుల్ బాకీనీ రమేష్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత పార్టీ నాయకులపై కుల దురహంకార ఆరోపణలు పసికందు హత్య ఘటనపై ప్రగతిశీల మహిళా సంఘం ఆగ్రహం

**భారతీయ వెలుగు / బంట్వారం ప్రతినిధి : ఫిబ్రవరి 24**
తెలంగాణ రాష్ట్రంలో జరిగిన దారుణ ఘటన సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసిందని ప్రగతిశీల మహిళా సంఘం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా చాకలి కుటుంబంపై అగ్రకుల దౌర్జన్యం ప్రదర్శించబడిందని, తల్లి పొత్తిలో ఉన్న పసికందును కాళ్లతో తన్ని, గొంతు నులిమి హత్య చేయడం అమానుషమని పేర్కొంది. దైవ దర్శనం కోసం వచ్చిన ఆ కుటుంబం తమ వద్ద డబ్బులు లేవని, బయట నుంచే దర్శనం చేసుకుంటామని చెప్పినా వినకుండా ఆధిపత్య కుల, వర్గ అహంకారంతో దళిత మహిళను అసభ్య



పదజాలంతో దూషించడం, ఆమెను మరియు ఆమె భర్తను గదిలో బంధించి కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని తెలిపింది. ఒక తల్లి కళ్లముందే పసికందును హత్య చేయడం మానవత్వానికే మచ్చ అని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటన జరిగి ఐదు రోజులు గడిచినా నిందితులను అరెస్ట్ చేయకపోవడం అత్యంత ఆందోళనకరమని, అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొంది. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో నిందితులు తప్పించుకుంటున్నారనే వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపింది. ప్రతిపక్ష నేతల మౌనం కూడా ఇటువంటి నేరాల పట్ల సామాజిక బాధ్యతారాహిత్యానికి సంకేతమని విమర్శించింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై. గీత మాట్లాడుతూ, పసికందు హత్యకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, వేగవంతమైన న్యాయ విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని, బాధిత కుటుంబానికి సముచిత ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కుల వివక్ష, మహిళలపై హింసను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కూడా ఆమె కోరారు. మహిళలపై, దళితులు మరియు బీసీలపై జరుగుతున్న ఇలాంటి దాడులు సమాజానికి ప్రమాదకర సంకేతాలు ఇస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, కుల నిర్మూలనకు పోరాడాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ప్రగతిశీల మహిళా సంఘం ప్రకటించింది.

# కూకట్పల్లిలో నిస్సహాయ స్థితిలో వృద్ధుడు...


**- ఎమ్మెల్యే కృష్ణారావు ఆదేశాలతో ఆశ్రయం కల్పించిన బిఆర్ఎస్ నేత బొట్టు విష్ణు...**



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి పాత శివాలయం వద్ద కొద్ది రోజులుగా రోడ్డుపై అనాధ స్థితిలో నివసిస్తున్న వృద్ధుడి పరిస్థితి స్థానికులను కలిచివేసింది. ఈ విషయం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి సహాయక చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియోజకవర్గ ఎస్సీ విభాగ అధ్యక్షులు, కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొట్టు విష్ణు ఆ వృద్ధుడిని శివనంద రీహాబిలిటేషన్ హోమ్‌కు తరలించారు. అక్కడ వృద్ధుడికి అవసరమైన చికిత్స చేయించి సంరక్షణ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మానవతా దృక్పథాన్ని ప్రశంసిస్తూ అవసరమైన వారికి అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.

# హోటల్లో కనిపించని పరిశుభ్రత - పట్టించుకోని అధికారులు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(రాజమహేంద్రవరం/అనపర్తి):**
నేటికాలంలో ఎవరి పనులతో వారు లేదా భార్యా భర్తలు ఇరువురు ఏదో ఒక వృత్తిలో బిజీ బిజీగా ఉండటంతో చాలా కుటుంబాలు ఉదయం, సాయంత్రం హోటల్లో టిఫిన్ (ఆహారానికి) ప్రాధాన్యత ఇస్తున్నారు.అయితే ఇదే అదనుగా ఎటువంటి శుభ్రత, నాణ్యత పాటించకుండా అమ్మకాలు కొనసాగిస్తుండటంతో ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ముఖ్యంగా గ్యాస్ ట్రబుల్ వంటి అనేక వ్యాధుల బారిన పడుతున్నట్టు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇటీవల నియోజకవర్గ కేంద్రం "అనపర్తి"లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటల్లు, బేకరీలు అనేక ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుంది.అయితే చాలా హోటల్స్ లో పరిశుభ్రత,నాణ్యత పాటించడం




లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను కస్టమర్లకు అమ్ముతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనిఖీ చేయాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. హోటల్లో తనిఖీ నిర్వహించాల్సిన అధికారులు కేవలం ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే అక్కడికి వెళ్లి శాంపిల్స్ సేకరించడం కాక నిత్యం సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. తరచూ సంబంధిత శాఖ అధికారులు తనిఖీల నిర్వహిస్తే హోటల్ యజమానులు నాణ్యత పాటించి కస్టమర్లకు క్వాలిటీ ఆహార పదార్థాలు అందిస్తారని సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వలనే ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు దొరకడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.కొన్ని హోటల్లో అపరి శుభ్రంగా ఉన్న కిచెన్ లోనే వంటలు తయారు చేస్తున్నట్టు ఎటువంటి శుభ్రత పాటించడం లేదని పలువురు ఆందోళన చెందుతున్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం ఫిబ్రవరి 25, 2026

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
నిజామాబాద్ జిల్లా బోధన్ కోర్టు మహిళా న్యాయవాది జి. కళ్యాణి పై దాడికి నిరసనగా మంగళవారం వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి ప్రధాన ద్వారం ముందు నినాదాలతో నిరసన తెలిపారు. సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ మహిళా న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల్ గౌడ్, పిట్టల మనోహర్ పెంటరాజు, కొడిమ్యాల పురుషోత్తం, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, స్రవంతి, అపర్ణ, నాయిమా నాసారి న్యాయవాదులు పాల్గొన్నారు.

# బేతిగల్ గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న జమ్మికుంట మున్సిపల్ చైర్మన్.!.

**భారతీయ వెలుగు ప్రతినిధి వీణవంక ఫిబ్రవరి 24.**
వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో శ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి నాభిశిల బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. గ్రామ దేవాలయం ప్రాంగణం పూలతో అలంకరించి, రంగవల్లులు వేయించి, దీపాలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దారు. వేదమంత్రోచ్చారణల నడుమ అర్చకులు ప్రత్యేక హోమాలు, పూజలు, కుంకుమార్చనలు నిర్వహించగా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

ఈ మహోత్సవ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు చైర్మన్ గారికి తీర్థప్రసాదాలు అందజేసి ప్రత్యేక ఆశీర్వచనాలు ఇచ్చారు. అనంతరం గ్రామ సర్పంచ్ సారయ్య, ఉపసర్పంచ్ మహేష్ ఆధ్వర్యంలో చైర్మన్ గారిని పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువతరం హర్షధ్వానాలతో స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ, శ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవారి కటాక్షంతో బేతిగల్ గ్రామ ప్రజలందరూ



ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, పంటల సమృద్ధితో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఐక్యత, సామరస్యం మరింత బలపడాలని, యువత సమాజ సేవలో ముందుండాలని సూచించారు. దేవాలయాలు గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతిని నిలబెట్టే శక్తిగా నిలుస్తాయని తెలిపారు.

గ్రామ అభివృద్ధి అంశాలపై కూడా చైర్మన్ స్పందిస్తూ, తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. అమ్మవారి ఆశీర్వాదంతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు.



గ్రామ సర్పంచ్ సారయ్య మాట్లాడుతూ, ప్రథమ వార్షికోత్సవాన్ని గ్రామ ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహించామని తెలిపారు. దేవాలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఉపసర్పంచ్ మహేష్ మాట్లాడుతూ, భక్తి కార్యక్రమాలు గ్రామ ఐక్యతకు నాంది పలుకుతాయని, యువతరం కూడా ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దిడ్డి రాము, గడ్డం దీక్షిత్, శ్రావణ్ కుమార్, కందల రాము తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా, గ్రామస్తులు శ్రద్ధగా స్వీకరించారు. మొత్తం కార్యక్రమం భక్తిరసపూర్ణంగా, ఉత్సాహభరితంగా సాగి గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది.

## ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలి

ఆందోళన వద్దు.... ఒత్తిడి జయిస్తేనే విజయం ఖాయం

**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని ఫిబ్రవరి 24**



మంథని: ప్రశాంతమైన వాతావరణం లో ఇంటర్మీడియట్ విద్యార్థులు తమ పరీక్షలు రాయాలని పెద్దపెల్లి జిల్లా గురుకులాల సమన్వయ అధికారి, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) మంథని ప్రిన్సిపల్ శ్రీనాథ్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మంథని పట్టణం గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే విజయం ఖాయమని అయనా తెలిపారు. పరీక్ష కేంద్రానికి ముందుగా చేరుకోవాలని అయన సూచించారు. ప్రశ్నలు తెలిసినవే వస్తాయని, కంగారు పడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ముందుగా ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదవాలని ఆయన తెలిపారు. చదివిన తర్వాత వచ్చినటువంటి సమాధానాలను ముందుగా రాసుకోవాలని, తదుపరి మిగతా వాటి గురించి ఆలోచించాలని ఆయన తెలిపారు. సమయాన్ని దృష్టిలో పెట్టుకుని పరీక్షకు సంసిద్ధత కావాలని ఆయన సూచించారు. పరీక్ష రాసే ముందు తగినంత త్రాగునీరు తీసుకోవాలని, ప్రశాంతంగా ఉత్తిడి చేయించుకుంటూ పరీక్షలు రాయాలని ఆయన పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులు విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ నవీన్, సీనియర్ అధ్యాపకులు సరిత, అధ్యాపకులు రమేష్, రాజేష్, రాజమౌళి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆది శ్రీనివాస్

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాదులో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం విస్తరణ అభివృద్ధితో పాటు నియోజకవర్గ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

## ఆర్జీ వన్ సిఎస్పిని సందర్శించిన టీబీజీకేఎస్ శ్రేణులు

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 24:**



రామగుండం 1 ఏరియా పరిధిలోని జీడీకే వన్ సిఎస్పిని మంగళవారం టీబీజీకేఎస్ శ్రేణులు, ఆర్జీ 1 ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు సిఎస్పి పరిసరాల్లో ఎండాకాలంలో దుమ్ము ప్రభావం ఎక్కువ ఉంటుంది కావున వాటర్ ట్యాంకర్ ను తక్షణమే కేటాయింపు చేసి వినియోగించాలని కోరారు. అదేవిధంగా ఎండాకాలంలో ఉద్యోగులకు పని స్థలాల్లో మజ్జిగ ప్యాకెట్లు అందించాలని కోరారు. ట్రేడ్ మెన్స్ కి కావలసిన పనిముట్లను అందించాలని అదేవిధంగా క్వాలిటీ డిపార్ట్మెంట్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై హెచ్ఓడీ పైడిశ్వర్ తో చర్చించారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భనలో టీబీజీకేఎస్ కోశాధికారి చెల్పురి సతీష్, కేంద్ర నాయకులు పోలాడి శ్రీనివాసరావు, ఫిట్ సెక్రెటరీ పుప్పల రవీందర్, నూతి రాజ్ కుమార్, అనురాగ్ మల్లారెడ్డి, రాజకుమార్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న పంటలు -- రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**--- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**

**భారతీయ వెలుగు ప్రతినిధి, ఇల్లందకుంట, ఫిబ్రవరి 24:**
ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాలలో సోమవారం సాయంత్రం వీచిన విపరీత ఈదురు గాలులతో మక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మండల పరిధిలోని ఇల్లందకుంట, బూజునూరు, చిన్న కోమటిపల్లి, సిరిసేడు, టేకుర్తి గ్రామాలలో సుమారు 350 ఎకరాల వరకు యాసంగి మక్కజొన్న పంట నేలకొరిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము దెబ్బతిన్న పంట పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, “యాసంగి సీజన్‌లో ఎంతో శ్రమించి వేసుకున్న మక్కజొన్న పంట పిసు దశకు చేరుకున్న సమయంలో ఈదురు గాలులు రావడం రైతులకు తీవ్ర దెబ్బ. మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టుగా పరిస్థితి



తయారైంది” అని అన్నారు.

రైతులు అప్పులు తీసుకుని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వేసి ఎంతో కష్టపడి పంటను పెంచుకున్నారని, ఈ దశలో పంట నేలకొరగడం వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసిందన్నారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి నిజమైన నష్టం అంచనా వేయాలని డిమాండ్ చేశారు.

నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి ఎకరానికి రూ.50,000 నష్టపరిహారం అందించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం అకాల వర్షాలు, ఈదురు గాలులతో వేల ఎకరాల పంటలు నష్టపోతున్నాయని, దీనివల్ల రైతులు అప్పులబాధతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుల సమస్యలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, ఆచరణలో సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే లక్ష్యమని చెబుతున్నప్పటికీ, నష్టాల సమయంలో తగిన పరిహారం అందక రైతులు ఆర్థికంగా కుంగిపోతున్నారని విమర్శించారు. ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయే పంటల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఫసల్ బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి రైతులను రక్షించాలని డిమాండ్ చేశారు.

తక్షణ చర్యలు తీసుకోకపోతే నష్టపోయిన రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు చింతల కౌశిక్, వెంకట్రాజ్యం, లచ్చయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# మెడికల్ కాలేజీకి పార్థివ దేహం దానం..!

**- అభినందించిన సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నరేందర్**
**- సహకారం అందించిన సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు**

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 24:**
పెద్దపల్లి జిల్లా గుర్రంపల్లి గ్రామానికి చెందిన ఒడ్నాల చంద్రయ్య (72) అనే వృద్ధుడు అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఈనెల 21న పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని దహనం చేయకుండా గ్రామ పెద్దలు స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ తొగరి సంపత్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం ఆధ్వర్యంలో పార్థివదేహాన్ని రామగుండం మెడికల్ కాలేజీకి దానం చేయడానికి ముందుకు వచ్చారు. మృతి చెందిన చంద్రయ్యకు కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ లేకపోవడంతో, వారితో సన్నిహితం ఉన్న సర్పంచ్ తొగరి



సంపత్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం ఈ నిర్ణయం తీసుకోవడానికి అంగీకారం తెలిపారు. ముందుగా మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురిలో భద్రపరిచారు. పోలీస్ స్టేషన్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తో పాటు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలు సేకరించి మంగళవారం రామగుండం మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్మెంట్ కు సమర్పించారు. అనంతరం సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ నరేందర్ ద్వారా పార్థివదేహాన్ని అనాటమీ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ శశికాంత్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో అప్పగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చంద్రయ్య పార్థివ దేహాన్ని కాల్చకుండా, పూడ్చకుండా వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దానం చేయడానికి తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామ పెద్దలే జోక్యం చేసుకొని ముదుకురవడం గొప్ప విషయం అన్నారు. పార్థీవ దేహాన్ని దానం చేయడానికి, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు కూడా సహకారాన్ని అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరు మరణానంతరం విలువైన పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీలకు దానం చేయాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న గ్రామ పెద్దలను జిజిహెచ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్, మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ అరుణ, ఆర్ఎంఓలు కృపాబాయి, దండే రాజు, రేణుక, అనాటమీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ కల్పన తదితరులు అభినందించారు. గ్రామ పెద్దలను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రతినిధులు లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు తదితరులు అభినందించారు. పార్థీవ దేహాన్ని దానం చేయడానికి సహకారాన్ని అందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసు తోపాటు మెడికల్ కాలేజీ, జీజీహెచ్ ఆస్పత్రి అధికారులు, సిబ్బందికి, పోలీస్ అధికారులకు, గ్రామ సర్పంచ్ తొగరి సంపత్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రైవర్లందరికీ ఉచిత కంటి వైద్య శిబిరం -- కరీంనగర్ పోలీస్ కమీషనరేట్

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 24**
తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టిన “అరైవ్ అలైవ్” (Arrive Alive) కార్యక్రమంలో భాగంగా, కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లందరికీ భారీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని సీపీ గౌష్ ఆలం తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల కంటి చూపు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంది. దృష్టి లోపం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టడానికి , డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ ఉచిత పరీక్షల శిబిరాన్ని నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంగళవారంనాడు సీపీ, పోలీసు కమీషనర్ కార్యాలయంలో ఇతర పోలీసు అధికారులతో కలిసి



ఆవిష్కరించారు.

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ డ్రైవర్ల భద్రతకు తమ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. “అరైవ్ అలైవ్” చొరవతో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.
- ప్రయాణానికి స్పష్టమైన కంటి చూపు చాలా ముఖ్యం. ప్రైవేట్ వాహనాలు, టిజిఆర్టిసి (TGRTC), ఆటోలు , భారీ వాహనాల డ్రైవర్లందరూ ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నామన్నారు.
- డ్రైవర్లందరికీ ఉచిత కంటి వైద్య శిబిరం ఫిబ్రవరి 27, 2026

?అస్త్ర కన్వెన్షన్ హాల్ కు
చేరుకుని, నిపుణులైన వైద్యులచే కంటి పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, ఏసీపీ లు వెంకటస్వామి , విజయకుమార్ , శ్రీనివాస్ , శ్రీనివాస జి, రమేష్, సతీష్ , రమేష్ , ఇన్స్పెక్టర్లు రామ్ చందర్ రావు , సృజన్ రెడ్డి , తిరుమల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన చైర్మన్ ను సన్మానించిన మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బంది..

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 24..**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ ప్రాంతంలో ఉన్న వాటర్ ట్యాంక్ ప్రాంగణం లో . మున్సిపల్ వాటర్ సప్లయ్ సిబ్బంది ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ని, అలాగే ప్రజాహిత సేవలో ముందుండే దిడ్డి రాము ని ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు, మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





కార్యక్రమం ప్రారంభంలో చైర్మన్ కి పూలమాలలు వేసి, శాలువాతో ఘన సత్కారం చేసి తమ అభినందనలు తెలియజేశారు. వాటర్ సప్లయ్ సిబ్బంది మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు తాగునీటిని నిరంతరాయంగా అందించడంలో మున్సిపల్ యంత్రాంగం కృషి చేస్తోందని, కొత్త చైర్మన్ నాయకత్వంలో ఈ సేవలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గణేష్ నగర్ సహా పలు వార్డుల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతున్న సందర్భంలో, వాటి పరిష్కారానికి చైర్మన్ తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు.

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణ అభివృద్ధి తన ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గణేష్ నగర్ ప్రాంతంలో నీటి ఒత్తిడి సమస్య, పైపుల లీకేజీలు, మోటార్ మరమ్మతులు వంటి అంశాలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

"పట్టణ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత. సిబ్బంది కష్టాన్ని గుర్తించి, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తాను. ప్రతి వార్డు అభివృద్ధే మా లక్ష్యం" అని చైర్మన్ పేర్కొన్నారు. సిబ్బంది సమస్యలు, అవసరాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తగిన ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు.

దిడ్డి రాము మాట్లాడుతూ, మున్సిపల్ యంత్రాంగం ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితేనే ఫలితాలు శాశ్వతంగా ఉంటాయని సూచించారు.

ఈ కార్యక్రమంలో వాటర్ సప్లయ్ సభ్యులు జక్కే కరుణాకర్, ప్రవీణ్ రెడ్డి, ఉపేందర్, దొడ్డి రత్నాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, రోజువారీగా ఉదయం నుండి రాత్రివరకు తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా శ్రమిస్తున్నామని తెలిపారు. పాత పైపుల మార్పిడి, కొత్త కనెక్షన్లు, ట్యాంక్ శుభ్రపరిచే పనులు, మోటార్ల నిర్వహణ వంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా కొనసాగుతున్నాయని వివరించారు.

స్థానిక ప్రజలు కూడా చైర్మన్ ని అభినందిస్తూ, గణేష్ నగర్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. వీధి దీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై చైర్మన్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. మున్సిపల్ సిబ్బంది ఐక్యత, ప్రజల మద్దతు, నాయకత్వం కలిసివస్తే జమ్మికుంట పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. చివరగా పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# సీఎం కప్ స్టేట్ టోర్నమెంట్ లో రామగుండం విద్యార్థుల హవా

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 24:**
హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 22, 23 తేదీలలో జరిగిన సీఎం కప్ కరాటే స్టేట్ టోర్నమెంట్ లో రామగుండానికి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్, విద్యార్థులు ప్రత్యేకమైన ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ టోర్నమెంట్ లో 33 జిల్లాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా.. అండర్ 14 -15 విభాగంలో -47 కిలోల ఎం.ముక్తిశ్రీ వెండి పతకం, o54 కిలోల పి.సహస్ర కాంస్య పతకం సాధించారు. ఈ పతకాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను, కోచ్ కరాటే శ్రీనివాస్ ను పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ సురేష్, తెలంగాణ పేట ప్రెసిడెంట్ కొమురోజు శ్రీనివాస్, తెలంగాణ పేట వైస్ ప్రెసిడెంట్ శోభారాణి, పెద్దపల్లి జిల్లా పేట ప్రెసిడెంట్ ఎం.సురేందర్, పెద్దపల్లి జిల్లా పేట సెక్రటరీ రమేష్, తెలంగాణ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, తెలంగాణ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రటరీ ఎం.రమేష్, తెలంగాణ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ట్రెజరర్ కొయ్యడ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్.శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, అభిజ్ఞ, షైనీ, శుభ శ్రీ, హేమలత మహజి, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రెటరీ గణేష్ రాజ్, స్పందన క్లబ్ సెక్రటరీ, డాక్టర్ కి నరేంద్ర సోనీ, జిపిటి స్వామి, చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.



# 5 వ వార్డు లో పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన: అంబటి నర్సింగ్

**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని ఫిబ్రవరి 24**
మంథని మున్సిపల్ 5 వ వార్డు లోని కూచిరాజ్ పల్లి, శ్రీరామ్ నగర్ , గంగాపురి, బోయిన్ పేట్ గ్రామాలలో పారిశుధ్యం లోపించిందని వీధి దీపాలు వెలగడం లేదని, రోడ్లపై చెత్త, పిచ్చి మొక్కల తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్నేహిత న్యూస్ ప్రతినిధి అంబటి నర్సింగ్ వినతి పత్రంలో తెలియజేశారు కుక్కలు, కోతుల, బెడద ఎక్కువగా ఉందని దోమలు అధికంగా ఉన్నాయని దోమల మందు స్ప్రే చేయాలని వారు అన్నారు మోరిలలో చెత్త పేరుకుపోయి మురికి వాసన వస్తుండటంతో పిల్లలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మూడు సంవత్సరాలు గా ఒక్క కొత్త లైట్ పెట్టలేదని ఇంతకు ముందు పెట్టిన లైట్లు వాటి లైఫ్ టైమ్ అయిపోయిందని కొత్తవి పెట్టాలని మున్సిపల్ కమిషనర్ ను వేడుకున్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ , ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపిన కరీంనగర్ జేఏసీ నాయకులు

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 24**
కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన క్యాష్‌లెస్ హెల్త్ స్కీమ్‌పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కేబినెట్ మంత్రివర్గానికి , రాష్ట్ర ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

1056 కోట్ల రూపాయల నిధులతో హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం, ఉద్యోగుల వాటాకు సమానంగా ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని సుమారు 17 లక్షల మంది ఉద్యోగులు , పెన్షనర్లకు ఈ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ద్వారా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

అదే విధంగా 7.5 లక్షల మంది ఉద్యోగ పెన్షనర్లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1.2 కోట్ల ఉచిత బీమా కల్పించడం పట్ల 60 సంవత్సరాల లోపు సాధారణ మరణం చెందిన ఉద్యోగులకు రూ.10 లక్షల బీమా వర్తింపజేయడం శుభపరిణామమని అయన అన్నారు.



ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ నిధులను ఇతర సంక్షేమ పథకాల కోసం వినియోగించకుండా, కేవలం ఉద్యోగుల ఆరోగ్య రక్షణ కోసమే ఉపయోగించాలన్నారు. పూర్తిస్థాయి క్యాష్‌లెస్, లిమిట్‌లెస్ వైద్య విధానాన్ని అమలు చేసే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, ఉద్యోగులందరికీ ఆరోగ్య డిజిటల్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఉద్యోగులందరూ ఈ హెల్త్ కేర్ ట్రస్ట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ, గతంలో పెండింగ్ బకాయిలు, జీపీఎఫ్, ఇన్సూరెన్స్, పెన్షనర్ బెనిఫిట్స్ నిధుల వినియోగంపై ఉన్న అనుమానాల దృష్ట్యా, ఈ ట్రస్ట్ నిధులు కూడా ఇతర అవసరాలకు మళ్లించబడకుండా స్పష్టమైన హామీ ఉండాలని కోరారు. కరీంనగర్ జిల్లా తరఫున రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్,టీఎన్జీవోల సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ , జేఏసీ నాయకులు అందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు , కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ,కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, గెజిటేడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ ,కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి, పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి సుమంత్ రావు, రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కోమ్మేర శ్రీనివాస్ రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి, కార్యదర్శి లింగయ్య, మహిళా నాయకులు శారద, సునీత, జిల్లా నాయకులు రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, శంషుద్దీన్ ,వంశీ ,కరుణాకర్, కమలాకర్ ,శంకర్, నారాయణ, లవ కుమార్ ,రాజేష్ ,నరేష్ ,జియా ,సంపత్ ,ప్రదీప్ ,కొమురయ్య ,రాజేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న వి.వి లక్ష్మీనారాయణ

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని కేంద్ర అన్వేషణ బ్యూరో (సిబిఐ) మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి లక్ష్మీనారాయణ తన భార్యతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనము గావించి, స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదం అందజేశారు.



# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్ పొనగంటి విష్ణుకు ఘన సన్మానం.....

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట, ఫిబ్రవరి 24:**
జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసి 11వ వార్డు కౌన్సిలర్‌గా ప్రజాభిమానంతో గెలుపొందిన యువ నాయకుడు పొనగంటి విష్ణును మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సత్కార కార్యక్రమం మంగళవారం రోజున హైదరాబాద్‌లో నిర్వహించబడగా, సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం స్వయంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం మాట్లాడుతూ, సమాజ సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న యువ నాయకులను ప్రోత్సహించడం మున్నూరు కాపు సంఘం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకొని స్థానిక స్వపరిపాలనలో అడుగుపెట్టిన పొనగంటి విష్ణు భవిష్యత్తులో ప్రజల ఆశయాలను నెరవేర్చే నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు.

సన్మానానికి స్పందించిన కౌన్సిలర్ పొనగంటి విష్ణు మాట్లాడుతూ, 11వ వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకం జీవితాంతం మరువలేనిదని పేర్కొన్నారు.



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, శుభ్రత, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కార్యాచరణ చేపడతానన్నారు.

జమ్మికుంట మున్సిపాలిటీలో 11వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. యువత, మహిళలు, వృద్ధులు అందరికీ ఉపయోగపడే విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యమని, అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం



నాయకులు పొనగంటి మల్లయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొని కౌన్సిలర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

ప్రజల ఆశీర్వాదాలతో ముందుకు సాగుతానని కౌన్సిలర్ పొనగంటి విష్ణు మరోసారి స్పష్టం చేశారు.

# 11వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి పీర్ మహమ్మద్ కృషి..

**- పనులు ప్రారంభం**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పీర్ మహమ్మద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీర్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో రూ. 6 లక్షల నిధులతో సుమారు 110 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ ఆది శ్రీనివాస్ కు పీర్ మహమ్మద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# న్యాయవాదుల సంఘంలో మహిళలకు సముచిత స్థానం

**- కార్యవర్గం చారిత్రాత్మక నిర్ణయం**
**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
మహిళా న్యాయవాదుల ప్రోత్సాహానికి వేములవాడ న్యాయవాదుల సంఘం కార్యవర్గ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. సంఘంలో మహిళా న్యాయవాదులకు ప్రత్యేకంగా నాలుగు పదవులను కల్పిస్తూ కార్యవర్గంలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం జరిగిందని, ఈ నిర్ణయం మహిళా



న్యాయవాదుల సాధికారతకు, వారి నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ న్యాయవృత్తిలో మహిళల పాత్ర రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కీలక నిర్ణయం తీసుకున్నామని, మహిళా న్యాయవాదులకు సంఘంలో లైబ్రరీ, మహిళా ప్రతినిధి, సీనియర్ ఈసీ, జూనియర్ ఈసి మెంబర్లుగా ప్రత్యేక పోస్టులు కల్పించడం సంఘ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఈ నిర్ణయం ఇతర న్యాయవాదుల సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని, మహిళల భాగస్వామ్యం పెరగడం ద్వారా సంఘ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళా న్యాయవాదులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కట్కం జనార్ధన్, జాయింట్ సెక్రటరీ సంపత్ గౌడ్, క్రీడల కార్యదర్శి గుజ్జే మనోహర్, ట్రెజరర్ బొజ్జ మహేందర్, మహిళా ప్రతినిధి జక్కుల పద్మ, సీనియర్ కార్యవర్గ సభ్యులు తమ్మిరి అన్నపూర్ణ , గుడిపల్లి మహేష్, కనపర్తి రాజశేఖర్, గంప రమేష్, జూనియర్ కార్యవర్గ సభ్యులు బూర సరితలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడులు సామాగ్రి పంపిణీ

**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని ఫిబ్రవరి 24**
మంథని ఫిబ్రవరి 24: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పుట్టినరోజు సందర్భంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. మంగళవారం మంథని పట్టణం జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ లో ఎండి జాఫర్ పాషా ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, స్థానిక కౌన్సిలర్ కుర్ర లింగయ్య, సీనియర్ న్యాయవాది రఘోత్తం రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు మంథని సత్యం, కిషన్ జి, మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఎరుకల ప్రవీణ్, మోహన్ యాదవ్, లింగయ్య యాదవ్, దిగంబర్ పంపిణీ చేశారు.



# తెలంగాణలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా పేరుగాంచిన జమ్మికుంట మార్కెట్‌లో ఉత్సాహభరితంగా పత్తి లావాదేవీలు...

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 24...**

జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన పత్తి కొనుగోలు విక్రయాలు రైతులకు ఆశాజనకంగా కొనసాగాయి. తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా గుర్తింపు పొందిన ఈ మార్కెట్‌లో ప్రతిరోజూ భారీగా పంటలు చేరుతుండగా, ముఖ్యంగా పత్తి లావాదేవీలు చురుకుగా సాగుతున్నాయి.

తేది: 24-02-2026 రోజు: మంగళవారం

మంగళవారం రోజున మార్కెట్ యార్డుకు వివిధ గ్రామాల నుంచి రైతులు తమ పత్తిని ట్రాక్టర్లు, ఆటోలు, లారీల ద్వారా తీసుకువచ్చారు. తెల్లవారుజామున నుంచే యార్డు ప్రాంగణం రైతులతో, వ్యాపారులతో కిక్కిరిసిపోయింది. మార్కెట్ సిబ్బంది పర్యవేక్షణలో తూకం, గ్రేడింగ్, వేలం



ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించారు.

కాటన్ విడి పత్తి వివరాలు:
మొత్తం క్వింటాల్లు: 293
వాహనాలు (వెహికల్స్ ): 42
ధరలు (రూ./క్వింటాల్):
గరిష్ట ధర: -7,550
సాధారణ ధర: -7,000
కనిష్ట ధర: -6,200

ఈ ధరలు రైతులకు కొంత ఊరటనిచ్చాయని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. నాణ్యత ఆధారంగా ధరలు నిర్ణయించబడగా, మంచి గ్రేడ్ పత్తికి అత్యధిక ధర లభించింది. మార్కెట్‌లో పోటీగా వేలం జరగడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.

కాటన్ బ్యాగ్స్ వివరాలు:
క్వింటాల్లు: 00
రైతులు: 00
ధరలు: నిల్

ఈరోజు కాటన్ బ్యాగ్స్ ఎటువంటి రాకలు లేకపోవడంతో లావాదేవీలు జరగలేదు.

రైతులకు ఆశాజనక పరిస్థితి

మార్కెట్ కమిటీ అధికారులు మాట్లాడుతూ, ప్రస్తుత ధరలు గత వారంతో పోలిస్తే స్థిరంగా ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన పత్తికి మంచి ధర లభిస్తోందని, రైతులు పంటను సరిగా ఎండబెట్టి, శుభ్రంగా తీసుకురావాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం తాగునీరు, నీడ, తూకం యంత్రాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు.

రైతులు మాట్లాడుతూ, మార్కెట్‌లో పారదర్శక వేలం విధానం ఉండటం వల్ల న్యాయమైన ధరలు లభిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. మరిన్ని గోదాములు, నిల్వ సదుపాయాలు కల్పిస్తే ఇంకా సౌకర్యంగా ఉంటుందని సూచించారు.

జమ్మికుంట మార్కెట్ ప్రత్యేకత

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద మార్కెట్‌గా నిలిచింది. రోజుకు వందలాది వాహనాలు వివిధ పంటలతో మార్కెట్‌కు చేరుతుండగా, ముఖ్యంగా పత్తి, మక్కజొన్న, వరి లావాదేవీలు విస్తృతంగా జరుగుతుంటాయి. రైతులకు సముచిత ధరలు లభించేలా మార్కెట్ కమిటీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.

మొత్తంగా, 24-02-2026 మంగళవారం రోజున జరిగిన పత్తి లావాదేవీలు రైతులకు ఆశాజనకంగా నిలిచాయి. ధరలు స్థిరంగా కొనసాగడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ, రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ధరలు లభించాలని ఆకాంక్షించారు.

# జోగిపేట లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**భారతీయ వెలుగు , అందోలు**



సంగారెడ్డి జిల్లా అందోల్ మండల పరిధిలోని జోగిపేట పట్టణం లో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. 5వ తరగతి విద్యార్థిని,విద్యార్థులు వివిధ బాధ్యతలను చురుకుగా పోషించారు. కలెక్టర్‌గా సంజయ్ రామ్ , డీఈవోగా విష్ణు వర్ధన్, ఎంఈఓగా హర్షిత్ , ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయలుగా లక్ష్మి ప్రణతి, బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే ఉపాధ్యాయుల పాత్రలను విద్యార్థులే స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జగదీశ్వరి మాట్లాడుతూ...విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా బాధ్యతలు చేపట్టడం ద్వారా భవిష్యత్తులో లక్ష్యాలను సాధించేందుకు పునాది పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జగదీశ్వరి,ఉపాధ్యాయులు,జనార్ధన్ గౌడ్,శ్రీలత,అహ్మద్ పాషా,వీరేశం,యమున,సిబ్బంది పలువురు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



# జమ్మికుంట మెప్మ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఘన సన్మానం...

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 24 .**

జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణం శుక్రవారం ఉత్సాహభరిత వాతావరణంలో కళకళలాడింది. మెప్మ (మిషన్ ఫర్ ఎలిమినేషన్ అఫ్ పోవేర్టీ ఇన్ మునిసిపల్ ఏరియాస్ ) ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ లను ఘనంగా సన్మానించారు. మహిళా సంఘాల ప్రతినిధులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. “ఇల్లాలే ఇంటికి దీపం” అన్న నానుడిని



గుర్తు చేస్తూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుండి నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. కుటుంబ అభివృద్ధి నుంచి పట్టణ అభివృద్ధి వరకు మహిళల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడుతూ, సామాజికంగా చైతన్యవంతులు కావాలని సూచించారు. జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ముఖ్యంగా మహిళల పాత్ర మరింత ప్రాధాన్యమైందని స్పష్టం చేశారు.వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ మాట్లాడుతూ మెప్మ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. పట్టణంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు స్వయం ఉపాధి రంగంలో మరింత ముందుకు రావాలని, మున్సిపాలిటీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరి మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం ద్వారా పట్టణంలో సామాజిక మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. సి.ఎల్.అర్పీలు జ్యోతి, మంజుల తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ మహిళల ఐక్యతే వారి బలం అని అన్నారు. అర్పీలు దేవేంద్ర, విజయ, సరళ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

కార్యక్రమం సందర్భంగా పూలమాలలు, శాలువాలు కప్పి చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఘనంగా సత్కరించారు. మహిళా సంఘాల సభ్యులు నినాదాలతో సభను ఉత్సాహభరితంగా మార్చారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, మహిళా సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.చివరిగా చైర్మన్ మరోసారి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మహిళా శక్తిని ప్రతిబింబిస్తూ, పట్టణ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేసిన వేడుకగా నిలిచింది.

# నకిలీ సిగరెట్ల విక్రయాలపై టాస్క్ ఫోర్స్ ఆకస్మిక దాడులు

**- టాస్క్‌ఫోర్స్ సి.ఐ నటేష్**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

నకిలీ సిగరేట్ల విక్రయాలపై రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు మంగళవారం వేములవాడ పట్టణంలో పలు కిరాణా, సూపర్ మార్కెట్,పాన్ షాప్ లలో టాస్క్ ఫోర్స్ సీఐ నటేష్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ సిగరేట్ల విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు పట్టణంలో పలు కిరాణా షాప్స్, సూపర్ మార్కెట్లు, పాన్ షాప్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందని, ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ సిగరేట్లు విక్రయించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు చట్టాలను పాటించాలని సూచిస్తూ, నకిలీ సిగరేట్ల తయారీ లేదా విక్రయాలపై ఏవైనా సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టాస్కోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

» నేటినుండి సెక్షన్ 189 అమలు
» పట్టణ ఇన్‌స్పెక్టర్ బి. వీరప్రసాద్




**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద నేటి నుండి నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని, బిఎన్ఎస్ సెక్షన్ 189 అమలు చేయడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు మార్చి 18 వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివేకానంద జూనియర్ కళాశాల, సుమిత్ర శ్రీ వోకేషనల్ జూనియర్ కళాశాల పరిసరాల్లో 200 మీటర్ల వరకు ఈ ఆంక్షలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. పరీక్షా దినాల్లో ప్రతిరోజూ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుంపుగా చేరడం నిషేధమని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని ఫోటోకాపీ (జిరాక్స్) షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్షా సమయంలో మూసివేయాలని, లౌడ్ స్పీకర్లు, ఇతర శబ్దం కలిగించే పరికరాల వినియోగంపై నిషేధం ఉందని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ల ప్రతినిధులు, అనధికార వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద తిరగకూడదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ కోరారు.

# మంగళపర్తి గ్రామంలో ఘనంగా మల్లన్న జాతర ఉత్సవాలు

**- పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు మణికొండ రాఘవేంద్రరావు**

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 24**

మంగళపర్తి గ్రామంలో మల్లన్న జాతర ప్రత్యేక పూజలో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు మణికొండ రాఘవేందర్ రావు నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి జాతరలో పాల్గొనటం ఎంతో ఆనందంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి ఆర్థికంగా అండగా ఉంటామని యాదవ మిత్రులకు భరోసాని ఇచ్చారు మంగళపర్తి గ్రామంలో ఘనంగా మల్లన్న జాతర



ఉత్సవాలు ఉత్సవాల సందర్భంగా యాదవ సంఘం గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

తెలంగాణ రాష్ట్రంలో జాతర్ల సంస్కృతి ఆనాటి నుండి ప్రసిద్ధి గాంచింది వెల్దుర్తి మండల పరిధిలోని మంగళపర్తి గ్రామంలో మల్లన్న జాతర కార్యక్రమంలో భాగంగా యాదవుల ఇలవేల్పు మల్లికార్జున భ్రమరాంబ స్వామికి బోనాలు ఒగ్గు కథలు బండ్ల ఊరేగింపు మల్లన్న జాతర ప్రత్యేకత లో జాతర లో ముఖ్యమైన ఘట్టాలు పెద్దపట్నం ఒగ్గు పూజారులు బియ్యప్పిండితో రంగురంగుల పటాలను వేసి ప్రత్యేక పూజలు చేస్తారు అగ్నిగుండాలు ఉగాదికి ముందు వచ్చే ఆదివారాలు భక్తులు అగ్నిగుండాలు దాటి తామ భక్తిని నిస్వార్థంగా చాటుకుంటారు అదేవిధంగా దైవసత్తులు శివసత్తులు శివనామ స్మరణతో నృత్యం చేయడం ఒగ్గు పూజారులు డమరుకాలతో భారీ ఒగ్గు కథలు చెప్పడం ఆనాతి కాలం నుండి వస్తున్న సాంప్రదాయ పద్ధతి స్వామివారికి ప్రజల మొక్కుబడులు చెల్లించారు భక్తులు భక్తిశ్రద్ధలతో మల్లన్న స్వామి కొలుస్తారు స్వామి వారికి మొక్కుబడులను వివిధ రూపాల్లో చెల్లిస్తారు భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడానికి స్వామికి బోనాలు సమర్పిస్తారు ప్రత్యేక పూజలు ఒగ్గు పూజారులు డమరుకలతో ఒగ్గు కథలు చెప్పడం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ జాతర యొక్క ప్రత్యేకత మల్లన్న స్వామి తన భార్యలు గొల్ల కేతమ్మ మేడాలమ్మతో కలిసి దర్శనమిస్తారు అని భక్తుల ప్రగాఢ నమ్మకం ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు గ్రామ ప్రతినిధులు పెద్దలు యువత ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జమ్మికుంటలో భారీ స్థాయిలో ఉచిత కంటి వైద్య శిబిరం

» మోటారు వాహన డ్రైవర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
» అర్హులైన వారికి ఉచిత కళ్లజోడుల పంపిణీ -- సీపీ గౌస్ ఆలం

**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట: ఫిబ్రవరి 24.**

రోడ్డు భద్రతలో డ్రైవర్ల దృష్టి ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ జమ్మికుంట పట్టణంలో మోటారు వాహన డ్రైవర్ల కోసం ప్రత్యేక ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు టౌన్ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.ఈ నెల 26.02.2026 తేదీన ఉదయం 11 గంటలకు జమ్మికుంట వినాయక ఫంక్షన్ హాల్‌లో ఈ శిబిరం జరుగుతుంది. ఈ కార్యక్రమం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో నిర్వహించబడనుంది.

డ్రైవర్ల ఆరోగ్యం -- రోడ్డు భద్రతకు బలమైన అడుగు

ప్రస్తుతం రోడ్లపై వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, డ్రైవర్ల కంటి చూపు సరిగా ఉండటం అత్యంత అవసరం. చిన్నపాటి చూపు లోపాలు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయని పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో హెవీ



గూడ్స్ వాహనాల డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు తదితర వాణిజ్య వాహనాల డ్రైవర్లందరికీ ఈ శిబిరం ఎంతో ఉపయోగకరమని సీఐ రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు -- ఉచిత కళ్లజోడులు

శిబిరంలో నిపుణులైన కంటి వైద్యులు డ్రైవర్లకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహిస్తారు. దృష్టి లోపాలు గుర్తించిన వారికి అవసరమైన సలహాలు, చికిత్స సూచనలు ఇవ్వబడతాయి. అర్హులైన వారికి ఉచితంగా కళ్లజోడులు పంపిణీ చేయబడతాయి. ఈ కళ్లజోడులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వయంగా అందజేయనున్నట్లు తెలిపారు.

భారీగా పాల్గొనాలని పిలుపు

డ్రైవర్లు తమ డ్రైవింగ్ లైసెన్స్ లేదా గుర్తింపు పత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఈ శిబిరాన్ని ప్రతి డ్రైవర్ వినియోగించుకోవాలని, తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

“డ్రైవర్ ఆరోగ్యంగా ఉంటేనే రోడ్డు భద్రత సాధ్యమవుతుంది. ప్రమాదాలను నివారించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరం” అని సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

జమ్మికుంట పరిధిలోని అన్ని ట్రాన్స్‌పోర్ట్ యూనియన్లు, ఆటో యూనియన్లు, లారీ అసోసియేషన్లు తమ సభ్యులను పెద్ద సంఖ్యలో పాల్గొనమని కోరారు.

# కారు నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి

» ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని వాహనదారులతో ప్రతిజ్ఞ
» ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



కారు నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి, ట్రాఫిక్ నియమాలను పాటించాలని ట్రాఫిక్ సిఐ మోడెం సురేష్ అన్నారు. రహదారి భద్రతా నియమాల్లో భాగంగా మంగళవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ చౌరస్తాలో కారు నడిపే వారికి ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ మాట్లాడుతూ కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణ నష్టం తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. సీటు బెల్ట్ ధరించడం వ్యక్తిగత భద్రతే కాకుండా కుటుంబ సభ్యుల భవిష్యత్తు కోసం కూడా ఎంతో అవసరమని సూచించారు. అలాగే ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులతో రహదారి భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు పాల్గొన్నారు.

# తండాలను, గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత మాది

- బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్
- స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో 2కోట్లతో బంజారా భవన్ నిర్మాణం అవుతోంది
- జిపి భవనాలు లేని తండా గ్రామ పంచాయతీలకు జిపి భవనాలు మంజూరు చేస్తా..
- నియోజకవర్గంలోని 27తండా గ్రామ పంచాయతీలకు 15 రోజులలోపు 5 లక్షలు మంజూరు
- త్వరలోనే 27తండా గ్రామ పంచాయతీల సర్పంచ్ లతో ప్రత్యేక సమావేశం





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 24**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అన్ని తండాలను, గ్రామాలను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని పద్మావతి గార్డెన్స్ నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి జఫర్ గడ్ రోడ్ లోని పద్మావతి గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బంజారా ఆడపడుచులు సాంప్రదాయ వస్త్రాధారణ తో పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ సందడి చేశారు. చివరలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సైతం నృత్యం చేసి వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా భోగ్ బండార్ తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. బంజారా సమాజానికి మార్గదర్శిగా నిలిచిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం త్యాగం, సేవ, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతకు ఆదర్శప్రాయమైనవని పేర్కొన్నారు. బంజారా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడమే కాకుండా వారి అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల ద్వారా బంజారా సమాజాన్ని ప్రధాన ప్రవాహంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. తన జీవితమంతా బంజారాల అభ్యున్నతికే అంకితం చేసిన సంతు సేవాలాల్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని ఎంపీ పేర్కొన్నారు. గ్రామాల్లో విద్య, వైద్యం, పరిశుభ్రత రంగాల్లో అభివృద్ధి సాధించి, గ్రామాలను మోడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దే దిశగా సర్పంచులు కృషి చేయాలని సూచించారు. బంజారా జాతి అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని అన్ని తండాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు అవసరమైన నిధులను ఎంపీ, ఎమ్మెల్యే నిధుల నుంచి కేటాయిస్తామని తెలిపారు. సేవాలాల్ ఆశీస్సులతో అందరం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ఆడపిల్లల విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, కష్టపడి చదివించి ఉన్నత స్థాయికి చేరేలా ప్రతి కుటుంబం బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. 1739లో ఒక చిన్న మారుమూల తండాలో జన్మించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాలలో చైతన్యం కల్పించేందుకు విశేష కృషి చేశారని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కేంద్రంలో 2కోట్లతో బంజారా భవన్ నిర్మాణం వేగంగా నిర్మాణం అవుతోందని, ఆ భవన నిర్మాణం పూర్తి అయితే మన ఏ కార్యక్రమం అయిన అందులోనే చేసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని తండాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 27తండా గ్రామ పంచాయితీలలో గ్రామ పంచాయతీ భవనాలు లేని తండాలకు వెంటనే గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేస్తానని తెలిపారు. నియోజకవర్గం లోని అన్ని తండాలకు ఇప్పటికే బిటీ రోడ్లు వేసామని, ఇంకా ఏమైనా ఉంటే వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తానని అన్నారు. తండాలలో త్రాగు నీరు, డ్రానేజి, సిసి రోడ్ల వంటి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని 27తండా గ్రామ పంచాయతీలకు 15రోజులలలో 5లక్షల నిధులు మంజూరు చేస్తానని వెల్లడించారు. అలాగే రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో అధిక ప్రాధాన్యత కల్పిస్తానని తెలిపారు. అతి త్వరలోనే 27తండా సర్పంచ్ లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తండాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరంగా చర్చిస్తానని పేర్కొన్నారు.
తండాలలో అన్ని రకాల అభివృద్ధి పనులు చేసే బాధ్యత నాదని అందుకు మీరు చేయాల్సింది మీ పిల్లలను బాగా చదివించాలని తెలిపారు. చదువుతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. అలాగే మద్యపానానికి దూరంగా ఉండలాని సూచించారు. మద్యపానం, మత్తుపదార్థాలకు బానిస కావడం వల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యపానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా సర్పంచులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో సర్పంచులు బెల్ట్ షాపులు నడుపుతున్నట్లు నాకు తెలిస్తే వారి బెల్ట్ తీస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, సేవాలాల్ గురు బీ రమేష్ మహారాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, మార్కెట్ కమిటి చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్, మున్సిపల్ కౌన్సలర్లు, తహసీల్దార్లు, ఎంపిడివోలు , 27 తండా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మాజీ జడ్పీటీసీ లు, మాజీ ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంజారా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామంలో.. మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి నేతలు

- బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం, బియ్యం బ్యాగు అందించిన బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు






**భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 24**
గీసుకొండ మండలం 16 వ డివిజన్ పరిధి లోని ధర్మారం గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర కాన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు ఆదేశాల మేరకు స్థానిక డివిజన్ బిజెపి నాయకులతో కలిసి మంగళవారం 16వ డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్ బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం, బియ్యం బ్యాగ్ ను అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారికి మనోధైర్యం కల్పించి రాబోయే రోజుల్లో అన్ని రకాలుగా అండగా ఉంటామని, అర్హులైన కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ద్వారా కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు బిజెపి పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న- రాంప్రసాద్, సంకతాల శ్రీనివాస్, విజయ్, బిక్షపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్ అన్యువల్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు









**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 24**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ పరిధిలోని అల్ఫోర్స్ స్కూల్ లో నిర్వహించిన అన్యువల్ డే సందర్భంగా అల్ఫోర్స్ స్కూల్స్ చైర్మన్ వూట్కూరి నరేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు అన్యువల్ డే ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తొలుత స్కూలుకు విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. చేసిన సాంస్కృతిక పరిస్థితులను అలదింపచేశాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందించడంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శీభారాణి – రాజేందర్, కౌన్సిలర్స్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 24**
పరకాల మున్సిపాలిటీ పరిధిలో వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఇతర అధికారులతో పరకాల మున్సిపాలిటీకి సంబంధించి తాగునీటి సరఫరాకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు తాగునీటి సరఫరా కి సంబంధించి తీసుకుంటున్న చర్యలు, ప్రతిరోజు నీటి సరఫరా గురించి ,కలెక్టర్ కు మున్సిపాలిటీ కమిషనర్, అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సరఫరా లో ఎక్కడా కూడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట్ల నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ సుచరణ్, ఏఈ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశాల ఆధునీకరణకు చర్యలు

పశు వైద్యశాలల్లో సౌకర్యాలు, ఉపకరణాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఉచితంగా మందుల సరఫరా చేస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాలు సందర్భంగా రాష్ట్రంలోని పశు వైద్యశాలల్లో సౌకర్యాల కొరత, వైద్యుల నియామకాలపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుసమాధానం ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమైన శాఖలకు తాళాలు వేశారని.. అన్ని శాఖల్లో నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. ఇబ్బందులను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి వివరించారు. వెటర్నరీ ఆసుపత్రుల భవనాలు చాలా వరకు శిథిలావస్థకు చేరాయని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో నాబార్డ్ నిధులతో 326 భవనాలు మంజూరు చేశామని.. వాటిలో కొన్ని భవనాల నిర్మాణాలను అప్పట్లో పూర్తి చేశామని గుర్తుచేశారు. అయితే.. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక కొత్త భవనాల నిర్మాణం నిలిపేసిందన్నారు.

## కలెక్టరేట్ ఎదుట డెస్క్ జర్నలిస్టుల ఆందోళన

- కలెక్టర్ కు వినతిపత్రం అందించిన జర్నలిస్టు నాయకులు






**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 24**
హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట డెస్క్ జర్నలిస్టులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డెస్క్ జర్నలిస్ట్ లతో పాటు అన్ని విభాగాల్లో అక్రిడిటేషన్ కార్డులు తగ్గింపు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలు ఆందోళనలు పిలుపునిచ్చాయి. అందులో భాగంగానే హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో డెస్క్ జర్నలిస్ట్ లతో పాటుగా మిగతా యూనియన్ ల నాయకులు పాల్గొని తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యమని నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం డెస్క్ జర్నలిస్టులకు గతంలో వలే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ స్నేహ శబరీష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, బిఆర్ లెనిన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, మస్కపురి సుధాకర్, రాజ్ కుమార్,టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవ మూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, డెస్క్ జర్నలిస్టులు శంకేషి శంకర్ రావు, సిహెచ్ సోమనర్సయ్య, వర్దెల్లి లింగయ్య, అల్లం రాజేష్ వర్మ, నాయకులు కోరుకొప్పుల నరేందర్,బోల్ల అమర్, బొడిగె శ్రీనువాస్,సంపత్ రావు, కిరణ్ రెడ్డి,పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ఎం.సుధాకర్,శ్రీకాంత్, వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ ఘటనపై తక్షణ న్యాయ చర్యలు తీసుకోవాలి

- హై లెవెల్ ఎంక్వైరీ చేపట్టాలి
- అఖిల భారత హిందూ మహాసభ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డమీది కల్యాణ్ గౌడ్ డిమాండ్



**భారతీయ వెలుగు**
హైదరాబాద్, ఫిబ్రవరి 24 బాన్సువాడ పట్టణంలో భక్తి గీతాల విషయంలో ప్రారంభమైన చిన్న వివాదం సామూహిక అల్లర్లకు దారితీసి ప్రజల ఇళ్లపై రాళ్ల దాడులు జరగడం, పోలీసు సిబ్బందికి గాయాలు కావడం రాష్ట్ర శాంతి భద్రతలకు తీవ్రమైన హెచ్చరికగా భావిస్తున్నామని అఖిల భారత హిందూ మహాసభ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డమీది కల్యాణ్ గౌడ్ అన్నారు. ఒక సాధారణ ఘటన ఇంత పెద్ద ఉద్రిక్తతకు దారితీయడం వెనుక ఉన్న పరిస్థితులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చిన్న వివాదం పెద్ద గుంపులుగా మారి అల్లర్లకు దారితీస్తే అది చట్టవ్యతిరేక సమూహంగా పరిగణించబడుతుందని ఆయన పేర్కొన్నారు. బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.
ప్రభుత్వం తక్షణమే
హై లెవెల్ మేజిస్ట్రియల్ లేదా జ్యుడీషియల్ ఎంక్వైరీ ఏర్పాటు చేయాలని,
సీసీటీవీ ఫుటేజ్ పూర్తి విశ్లేషణ చేయాలని,
ముందస్తు ప్రణాళిక లేదా కుట్ర కోణంలో దర్యాప్తు జరపాలలని కోరారు.
బాధిత కుటుంబాలకు భద్రత కల్పించాలని, ఆస్తి నష్టం పరిహారం వెంటనే చెల్లించాలని అన్నారు.
రాష్ట్రంలో ఎవరైనా పౌరుల మత స్వేచ్ఛ, ప్రాణ భద్రతకు హాని కలిగితే అది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. చట్టపరమైన హక్కుల పరిరక్షణలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయమని తెలిపారు. శాంతి, సామరస్యమే మా లక్ష్యం. కానీ చట్టబద్ధమైన న్యాయం జరిగితేనే శాంతి నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత ప్రాముఖ్యతతో పరిగణించి తక్షణ చర్యలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## కబేళాకు తరలిస్తున్న గోవుల పట్టివేత గోరక్షక్ కార్యకర్తల రాకతో ఉద్రిక్తత

**హైదరాబాద్,ఫిబ్రవరి24 భారతీయ వెలుగు**
రాజేంద్రనగర్ పరిధిలోని ఆరంఘర్ చౌరస్తాలో భారీ కంటైనర్లో గోవులను తరలిస్తుండగా గోరక్షక్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కంటైనర్ డ్రైవర్పై స్థానికులు, గోరక్షక్ కార్యకర్తలు దాడికి దిగారు. ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చెలరేగడంతో ఉద్రిక్తత నెలకొంది. భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడి వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. గోవులను గోశాలకు తరలించాలని గో రక్షక్ కార్యకర్తలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం ఫిబ్రవరి 25, 2026

# విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సంఘాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**●ఎంఎల్ఏ చింతకుంట విజయరమణ రావుకు విజ్ఞప్తి**

ఎల్కతుర్తి ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు

తెలంగాణ రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి, సంక్షేమం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుకు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సంఘాల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య ప్రతినిధులు విజ్ఞప్తి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తొవిటి సదానందచారి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాలను 11 నుండి 15 మంది సభ్యులతో ఆన్‌లైన్‌లో సొసైటీ రిజిస్ట్రేషన్ చేయడం సాధ్యపడడం లేదని తెలిపారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.అలాగే 2019లో గత ప్రభుత్వం సబ్సిడీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి బడ్జెట్ కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2023



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన అభయ హస్తం మెనిఫెస్టోలో బీసీ కార్పొరేషన్లు, ఫెడరేషన్ల క్రింద నమోదైన ప్రతి కో–ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికల నిర్వహణతో పాటు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చినందున ఆ ప్రకటనను అమలు చేయాలని డిమాండ్ చేశారు.2025–26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో విశ్వబ్రాహ్మణ ప్రాథమిక కో–ఆపరేటివ్ సొసైటీలకు రూ.1000 కోట్ల నిధులు కేటాయించి ప్రతి సంఘానికి రూ.20 లక్షల సబ్సిడీ ఇవ్వాలని కోరారు. బీసీ సంక్షేమంలో భాగంగా సీసీజీని పునరుద్ధరించి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించాలన్నారు.

అదేవిధంగా, విశ్వబ్రాహ్మణ మహిళా సహకార సంఘాలకు డ్వాక్రా, శ్రీనిధి మహిళా సంఘాల మాదిరిగా బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీ రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జీవో నెం.9 (బీసీడబ్ల్యూ–బి డిపార్ట్మెంట్, 27–05–2016) ప్రకారం జిల్లా కలెక్టర్లను చైర్మన్‌లుగా నియమించి సంక్షేమ కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు చేపట్టాలనికోరారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి విద్యాసాగర్, రాష్ట్ర అడిషనల్ ప్రధాన కార్యదర్శి డా. రామగిరి లింగయ్య, రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి శివారు సూరారం వద్ద రోడ్ డైవర్షన్ సూచికలు లేక వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

**●సంబంధిత అధికారుల స్పందన కరువైంది**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి శివారు సూరారం ప్రాంతంలో నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక డైవర్షన్ వద్ద సరైన సూచికలు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. సూరారం పెట్రోల్ బంకు సమీపంలో నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నప్పటికీ, రహదారి మళ్లింపు గురించి స్పష్టమైన మార్గదర్శక బోర్డులు లేకపోవడం సమస్యలకు దారితీస్తోంది.డైవర్షన్ బోర్డులు, దిశా సూచికలు, హెచ్చరిక ఫలకాలు సరైన ప్రదేశాల్లో లేకపోవడంతో పలువురు వాహనదారులు రాంగ్ రూట్‌లోకి వెళ్లి కిలోమీటర్ల దూరం ప్రయాణించి తిరిగి వెనక్కి రావాల్సి వస్తోంది. దీనివల్ల సమయం,



ఇంధనం వృథా కావడమే కాకుండా ప్రమాదాల భయం కూడా నెలకొంది. ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు మార్గం తెలియక మరింత అయోమయానికి గురవుతున్నారు.ప్రత్యేకించి రాత్రి సమయంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. డైవర్షన్ వద్ద తగిన లైటింగ్ సదుపాయం లేకపోవడంతో పాటు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు, రోడ్ మార్కింగ్స్ లేకపోవడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. భారీ వాహనాలు, బస్సులు మళ్లింపు మార్గంలో ఇబ్బందిగా తిరగాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు.స్థానిక



ప్రజలు,వాహనదారులు తక్షణమే స్పష్టమైన డైవర్షన్ బోర్డులు, ప్రతిఫలించే (రిఫ్లెక్టర్) సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో తగినంత లైటింగ్ కల్పించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది.అధికారులు వెంటనే స్పందించి అవసరమైన భద్రతా చర్యలు చేపడితే వాహనదారుల ఇబ్బందులు తగ్గి ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు సన్మానం

భారతీయ వెలుగు న్యూస్.

అశ్వారావుపేట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు అధ్యక్షతన మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ జూపల్లి శశికళ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు తో పాటు మున్నూరు కాపు సంఘానికి చెందిన ప్రజాప్రతినిధులు దండాబత్తుల ఆదిలక్ష్మి కట్టా సింధుజ కొట్టే నాగసునీత అట్టం రమ్య (పోకల) చిన్నంశెట్టి శ్రీను , తిరుమలశెట్టి వెంకన్నబాబు వీరిని శ్రీ సత్య సాయిబాబా కళ్యాణ మండపం నందు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణలి హాజరై కాపుసంఘ నాయకులతో కలిసి సన్మాన



కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం ప్రజా సేవలో ముందుండాలని కోరారు.కాపుసంఘం ఆధ్వర్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులను సత్కరించడం అభినందనీయం అని తెలిపారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు గారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు గారు మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ. వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ .మాజీ సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ. సుంకవల్లి వీరభద్రరావు.నారాయణపురం వైస్ ప్రెసిడెంట్ ఆకులు శ్రీను. జూపల్లి ప్రమోద్. పసుపులేటి రామస్వామి. వాస ఏసుబాబు. పాశం రామారావు. తాడేపల్లి రవి. సత్యం రామకృష్ణ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారాయణపురం గ్రామానికి గర్వకారణంగా నిలిచిన ఎఆర్ కానిస్టేబుల్ గడ్డం హరీష్

**●ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు**

ఎల్కతుర్తి ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు

ఎల్కతుర్తి మండలం వీరనారాయణపురం గ్రామానికి చెందిన ఎఆర్ కానిస్టేబుల్ గడ్డం హరీష్ ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో బాక్సింగ్ విభాగంలో రజత పతకం సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటుతూ రజత పతకం గెలుచుకోవడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా గ్రామ యువతతో కలిసి హరీష్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు



మాట్లాడుతూ, మా గ్రామం నుంచి ఇలాంటి ప్రతిభావంతులు రాష్ట్ర స్థాయిలో మెరిసి పేరు తెచ్చుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. హరీష్ భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధితో పాటు యువత క్రీడల్లో ముందుకు



రావాలని ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొని హరీష్‌కు అభినందనలు తెలిపారు.

# రంగా రూపను సత్కరించిన ఆర్యవైశ్య సంఘాలు.

భారతీయ వెలుగు న్యూస్ ప్రతినిధి మధిర ఫిబ్రవరి 22,

మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం నాడు 21 వార్డ్ కౌన్సిలర్ రంగ రూప శ్రీనివాస్ గారిని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం కమిటీ, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ, మధిర పట్టణ, మండల ఆర్య సంఘములు, గ్రేటర్ వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ప్రజాసేవలో అంకితభావంతో ముందుకు సాగుతున్న ఆమెకు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఈ



సందర్భంగా రంగా రూప శ్రీనివాస్ గారు మాట్లాడుతూ 21 వార్డు అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటానన్నారు. సమాజానికి సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ప్రజా సమస్యలపై రంగా రూప శ్రీనివాస్ గారు చూపుతున్న చొరవ ప్రశంసనీయం అని నాయకులు పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి,వార్డు ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

# ప్రధాన రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి : ఆర్. మధుసూదన్ రెడ్డి.

మణుగూరు, భారతీయ వెలుగు న్యూస్ , ఫిబ్రవరి 22.

మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేసి, లైటింగ్ ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలను, దుమ్ము, ధూళిని నివారించాలని, ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను కాపాడాలని, మరియు సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్తు తదితర స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు కి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రహదారిలో బొగ్గు టిప్పర్లు, ఇసుక లారీలు, ఇతర వాహనాలు విపరీతంగా రాకపోకలు సాగించడం వలన రోడ్డు మొత్తం గుంతల మయంగా తయారైందని, దీంతో ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరిగి, అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, గాయాల పాలవుతున్నారని, ప్రధాన రహదారికి బీటీ వేసి ప్యాచ్ వర్క్ చేయవలసి ఉండగా, రోడ్డు వెంబడి దుబ్బ, యాష్ ,కంకర పోయడం వలన వాహనాల రాకపోకల సందర్భంగా విపరీతమైన దుమ్ము లేస్తూ, ఆ ప్రాంతం గుండా ప్రయాణించలేని దుస్థితి



ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి రోడ్డు మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్తు, తదితర స్థానిక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వినతి పత్రం అందించిన వెంటనే ప్రజా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఆర్ మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారి యాత్విక వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం.

పినపాక, భారతీయ వెలుగు న్యూస్ , పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 22.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామంలోని వాగబోయిన చందర్ రావు మనవరాలు, మండారి వెంకటేశ్వర్లు -- శ్రావణి దంపతుల కుమార్తె చిన్నారి యాత్విక చెవులు కుట్టు వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారి యాత్వికకు ఆశీస్సులు అందించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి సాంప్రదాయ వేడుకలు కుటుంబ బంధాలను బలపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం,ఉప్పక సర్పంచ్ మట్ట బాబురావు, ఉప సర్పంచ్ రామ్మోహన్ ,



జానంపేట ఉపసర్పంచ్ దాట్ల రాజేష్ , గంగిరెడ్డి వెంకటరెడ్డి , రంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , లక్ష్మారెడ్డి , గుట్టయ్య , పేరం వెంకటేష్ రావు, ఉప సర్పంచ్ కోడమ్ రామ్మోహన్ రావు , బయ్యారం సర్పంచ్ సందీప్ రెడ్డి , వెంకట్రావుపేట సర్పంచ్ సుతారి సింధుజ , ఉపసర్పంచ్ మాటూరు రవీందర్ , అచ్చ నవీన్ , స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలపల్లి గ్రామ కిరాణా షాపులో ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామం ప్రారంభంలో ఉన్న ఒక కిరాణా దుకాణం లైసెన్స్ లేకుండా నిర్వహించబడుతూ, వినియోగదారుల నుంచి ఎంఆర్పీ ధరల కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామానికి చెందిన అడ్డూరి అనిల్ తన పిల్లలను కిరాణా సరుకుల కోసం దుకాణానికి పంపగా, గోల్డ్ డ్రాప్ ఆయిల్‌పై ఎంఆర్పీ ధర కంటే రూ.5 అధికంగా వసూలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అడ్వాన్స్ నిర్మల్ సబ్బు ప్యాకెట్‌పై రూ.2 అదనంగా తీసుకున్నట్లు వెల్లడించారు.ఈ విషయంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, లైసెన్స్ లేకుండా దుకాణం నిర్వహణపై మరియు ఎంఆర్పీ ధరల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్న అంశంపై తగిన



చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
వినియోగదారుల హక్కులను ఉల్లంఘించే విధంగా జరుగుతున్న ఈ చర్యలపై కన్స్యూమర్ ప్రొటెక్షన్ శాఖ అధికారులు విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆలమరణం పేదింటి కుటుంబంలో విషాదం

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 22 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్







రెడ్డిమల్ల నర్సయ్య

భర్త మరణం తట్టుకోలేక భార్య బుజ్జవ్వ లో బిపి తో జీవి విడిచిన వైనం శోకసముద్రంలో కుటుంబ సభ్యులు

నెల రోజుల క్రితం భర్త నేడు భార్య మృతిదిక్కుతోచని స్థితిలో 4 గురు కూతుర్లుఏ ఒక్క కుటుంబానికి ఇలాంటి పరిస్థితి రాకూడదుపసిప్రాయంలోనే జీతం ఉండి కడుపు మాడ్చుకొని బ్రతికి లేబర్ గా డ్రైవర్ గా కష్టపడి నిదురలేని రాత్రులు గడిపారుతనంతట తాను ఆత్మగౌరం తో ఎదిగి పెళ్లిచేసుకొని నలుగురు కూతుళ్లకు జన్మనిచ్చారు కూతుళ్లనే కొడుకులుగా పెంచి ఉన్నత చదువులు చదివించారువారు ఒక పూట తిన్న తినకున్న వారి ముఖంలో చిరునవ్వులతో బాధ తెలియకుండా బ్రతికారువారి బిడ్డలను అల్లారుముద్దుగా పెంచిన బాబన్న మరణించి నెల రోజులు గడచిపోక ముందేతన భర్త జ్ఞాపకాలతో అను నిత్యం తపిస్తూ శోకసంద్రంలో మునిగిన బుజక్క వారి పిల్లలను చూసుకుంటూ భర్తను తలచుకుంటూ కన్నీటి పర్యంతమవుతూ గుండె బరువెక్కి సమయానికి తిని తినక గుండె నిండా బాధతో లో బిపి తో శనివారం రోజు ప్రాణాలు విడిచిందిమీయొక్క ప్రేమ ఎల్లలు లేనిదిమీ మరణం కుటుంబంలో గ్రామంలో తీరని విషాదం నింపింది.




# 'ది కేరళ స్టోరీ 2'.. ముందు ఇక్కడ ప్రదర్శించండి: కేరళ హైకోర్టు

'ది కేరళ స్టోరీ 2' విడుదలకు ముందు కోర్టులో ప్రదర్శించాలని కేరళ హైకోర్టు పేర్కొంది. ఈ సినిమాలో కేరళను తప్పుగా చూపించారని ఆరోపణలు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయనే రాష్ట్ర ప్రజల ఆందోళనలను విస్మరించలేమని కోర్టు పేర్కొంది.

ఈ సినిమా సెన్సార్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం కేరళ హైకోర్టులో విచారణ జరిగింది. కోర్టులు సాధారణంగా సినిమాలకు సంబంధించి భావవ్యక్తీకరణ స్వేచ్ఛ విషయంలో జోక్యం చేసుకోదు. కానీ.. ఈ సినిమా టైటిల్‌లో కేరళ రాష్ట్రం పేరు ఉపయోగించారని ఈ నేపథ్యంలో దీనిపై విచారణకు అంగీకరించినట్లు పేర్కొంది. ఫిబ్రవరి 25న 'ది కేరళ స్టోరీ 2'ను కోర్టులో ప్రదర్శించాలని ఆ తర్వాతే దీని సెన్సార్ విషయంలో నిర్ణయం తీసుకోగలమని తెలిపింది.ఆయనకు అన్నిటితోనూ సమస్యే: 'ది కేరళ స్టోరీ 2' విమర్శలపై స్పందించిన దర్శకుడుదకామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఇటీవల 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా రూపొందింది 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్'. టీజర్, ట్రైలర్లు విడుదలయ్యాక ఈ మూవీ కూడా చర్చనీయాంశంగా మారింది. దీనిపై తాజాగా.. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీనిపై స్పందించారు. ఈ సినిమాపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. దీన్ని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 27న ఈ చిత్రం విడుదల కానుంది.

# ఏడుస్తూ నిద్రపోయిన రోజులు ఎన్నో ఉన్నాయి: మృణాల్ ఠాకూర్

శరీర బరువు కారణంగా తాను గతంలో ట్రోలింగ్‌ను ఎదుర్కొన్నట్లు నటి మృణాల్ ఠాకూర్ చెప్పారు. అది తనపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని.. ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసిందని అన్నారు. అలాంటి వాటిని పట్టించుకోవడం మానేసిన తర్వాత చాలా మార్పు వచ్చిందన్నారు. అక్షయ్ కుమార్ మాటలు తనలో ధైర్యాన్ని పెంచాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు."నాకు ఇంకా ఆ రోజులు గుర్తున్నాయి. ఏడుస్తూ నిద్రపోయి.. ఉబ్బిన కళ్లతో మేల్కొన్న రోజులు ఎన్నో ఉన్నాయి. శరీరాకృతి కోసం అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని నాకు నేను అనుకునేదాన్ని. దాన్ని అధిగమించడానికి చాలా ధైర్యం కావాలి. అప్పట్లో నా చుట్టూ ఉండేవారు కూడా నన్ను ట్రోల్ చేసేవారు. కానీ, ఒక రోజు జిమ్‌కు వెళ్లినప్పుడు సన్నటి అమ్మాయి నా వద్దకు వచ్చి 'నేను మీలాగా మారాలంటే ఏం చేయాలి' అని అడిగింది. అప్పుడే అర్థమైంది.. మనం ఎలా ఉన్నా నచ్చేవాళ్లకు నచ్చుతామని. మనల్ని మనం గౌరవించుకుంటే ఇతరులు కూడా విలువిస్తారు" అని మృణాల్ చెప్పారు.గతంలో అక్షయ్ కుమార్ చెప్పిన మాటలను ఆమె పంచుకున్నారు. "ఆయన మాటల తర్వాత నాలో చాలా మార్పు వచ్చింది. వేల మంది ట్రోల్స్ చేసినా అవేవి వినకుండా కొనసాగాలని అన్నారు. కానీ, సినిమాలో పాత్ర కోసం సన్నగా మారాల్సి వస్తే కచ్చితంగా మారాలని చెప్పారు. అప్పటి నుంచి ఆ మాటలే ఫాలో అవుతున్నాను" అని తెలిపారు.



# 'కథనార్' కోసం కత్తి పట్టిన అనుష్క..

## మలయాళంలో జెండా పాతేందుకు దేవసేన ప్లాన్!




టాలీవుడ్ అందాల చందమామ అనుష్క శెట్టి. ఒకానొక సమయంలో తెలుగు చిత్ర పరిశ్రమను తన అభినయంతో, గ్లామర్‌తో ఏకఛత్రాధిపత్యంగా ఏలింది ఈ మంగళూరు ముద్దుగుమ్మ. ప్రస్తుతం స్పీడ్ తగ్గించింది. 'ఘాటీ' తర్వాత ఈ స్వీటీ మళ్లీ తెలుగు తెరపై బిజీ అవుతుందనుకుంటే ఆ సినిమా వైఫల్యంతో సైలెంట్ అయిపోయింది. గత కొంతకాలంగా వెండితెరకు దూరంగా ఉంటూ అభిమానులను ఊరిస్తోంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' వంటి విభిన్నమైన సినిమాతో పలకరించినప్పటికీ.. కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న స్వీటీ.. ఇప్పుడు తన రూట్ మార్చింది.

**– 'కథనార్'తో విశ్వరూపం!**

తెలుగు, తమిళ భాషల్లో తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్న అనుష్క, ఇప్పుడు మలయాళ చిత్ర పరిశ్రమ లోకి భారీ ఎంట్రీ ఇస్తోంది. 'కథనార్: ది వైల్డ్ సోర్సరర్' అనే ఫాంటసీ థ్రిల్లర్‌లో ఆమె కీలక పాత్ర పోషిస్తోంది. జయసూర్య ప్రధాన పాత్రలో నటిస్తుండగా, మోహన్ లాల్, ప్రభుదేవా వంటి హేమాహేమీలు ఈ చిత్రంలో భాగస్వాములయ్యారు. 'ఘాటీ' మూవీ షూటింగ్ సమయంలోనే ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సినిమాలో తన పాత్ర కోసం అనుష్క ప్రత్యేకంగా కత్తి యుద్ధం, ఇతర యుద్ధ విద్యల్లో శిక్షణ తీసుకున్నట్లు సమాచారం.. పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రం అనుష్క కెరీర్‌కు మళ్ళీ పూర్వ వైభవం తెస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

**– రిలీజ్ కాకముందే మరో జాక్‌పాట్!**

'కథనార్' ఇంకా థియేటర్లలోకి రాకముందే, అనుష్క మాలీవుడ్ నుండి మరో క్రేజీ ఆఫర్ కొట్టేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. 'మంజుమ్మల్ బాయ్స్' వంటి సంచలన విజయాన్ని అందించిన దర్శకుడు షైజు ఖలీద్, తన తదుపరి ప్రాజెక్ట్ కోసం అనుష్కను ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ సినిమా పూర్తిగా అనుష్క పాత్ర చుట్టూ తిరిగే వుమెన్ సెంట్రిక్-యూత్ ఫుల్ కాన్సెప్ట్ అని తెలుస్తోంది. వరుసగా రెండు మలయాళ చిత్రాలు దక్కించుకోవడం ఆమె క్రేజ్‌కు నిదర్శనం.

**– యోగా టీచర్ నుండి గ్లోబల్ స్టార్ వరకు..**

మంగళూరులో పుట్టిన అనుష్క, సినిమా రంగంలోకి రాకముందు ప్రొఫెషనల్ యోగా ఇన్స్ట్రక్టర్. పూరీ జగన్నాథ్ 'సూపర్' సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఆమె, 'అరుంధతి'తో లేడీ సూపర్ స్టార్‌గా ఎదిగింది. 'బాహుబలి'లో దేవసేనగా ఆమె నటన ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా.. భాగమతి, రుద్రమదేవి వంటి చారిత్రాత్మక పాత్రలతో మెప్పించింది. ప్రస్తుతం అనుష్క తన సెకండ్ ఇన్నింగ్స్‌లో కేవలం క్వాంటిటీ కాకుండా క్వాలిటీ కే ప్రాధాన్యత ఇస్తోంది. త్వరలోనే ఆమె మలయాళ చిత్రాలతో మళ్ళీ తన మ్యాజిక్ రిపీట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.



# మణిరత్నం డైరెక్షన్‌లో సాయిపల్లవి

సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తూ పదేళ్ల కెరీర్‌లో పదిహేను సినిమాలు పూర్తి చేసి, ముప్ఫైకి పైగా అవార్డులను అందుకుంది సాయిపల్లవి. రీసెంట్‌గా 'అమరన్'లో నటనకు గాను ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకున్న ఆమె.. ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్ట్స్‌తో దూసుకెళుతోంది. తాజాగా ఈ వరుసలో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేరబోతోంది. ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కించబోతున్న చిత్రంలో సాయిపల్లవిని హీరోయిన్‌గా తీసుకోబోతున్నట్టు సమాచారం. రొమాంటిక్ డ్రామాగా రూపొందే ఈ చిత్రంలో శింబు లేదా ధ్రువ్ విక్రమ్ హీరోగా నటించబోతున్నట్టు వార్తలొచ్చాయి. కానీ అనూహ్యంగా ఇప్పుడు విజయ్ సేతుపతి పేరు ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చింది. తనకు జంటగా సాయిపల్లవి నటించనుందట. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనుండగా, ఇప్పటికే కొన్ని ట్రాక్స్ ఫైనల్ అయినట్టు తెలుస్తోంది. కెరీర్‌లో ఒక్కసారైనా మణిరత్నం డైరెక్షన్‌లో నటించాలని చాలామంది స్టార్స్ కోరుకుంటారు. అనుకోకుండా ఆ అదృష్టం సాయిపల్లవి తలుపు తట్టింది. ఇక ప్రస్తుతం హిందీలో 'రామాయణ' లాంటి ప్రతిష్టాత్మక చిత్రంలో సీతగా నటిస్తున్న ఆమె.. మరోవైపు ఆమీర్ ఖాన్ ప్రొడక్షన్‌లో 'ఏక్ దిన్' అనే సినిమా చేస్తోంది. అలాగే ధనుష్ హీరోగా 'అమరన్' డైరెక్టర్ తెరకెక్కిస్తున్న తమిళ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.



# రాజకీయాలు వద్దు.. వినోదమే కావాలన్నారు!

ఏ ఒక్కరినీ కించపరిచే సంభాషణలు కానీ, చిన్నబుచ్చుకునేలా చేసే సన్నివేశాలు కానీ 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో ఉండవన్నారు ఆ చిత్ర దర్శకుడు హరీశ్‌శంకర్. సినిమాలు వేరు, రాజకీయాలు వేరని పవన్‌కల్యాణ్ నమ్మడంతోపాటు, అదే మార్గాన్నే అనుసరిస్తుంటారని అందుకు తగ్గట్టే సినిమా ఉంటుందన్నారు. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా హరీశ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే... 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మార్చి 26న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఆదివారం ఇందులోని ఆరా ఆఫ్ ఉస్తాద్... పాట విడుదలైంది. ఈ సందర్భంగా హరీశ్ సోమవారం ఓ ప్రత్యేకమైన వీడియోను విడుదల చేశారు. "పవన్‌కల్యాణ్ వ్యక్తిత్వానికి, ఆయన నడవడికకు దగ్గరగా ఉండే ఈ పాటకి లభిస్తున్న స్పందన ఎంతో ఆనందాన్నిచ్చింది. అయితే కొంతమంది 'ఇందులో రాజకీయ పరమైన సంభాషణలు ఉంటాయా?' అని అడుగుతున్నారు. వాళ్లని ఉద్దేశించే ఈ వీడియో చేస్తున్నా. ఈ సినిమా మొదలుపెట్టిన రోజే కథానాయకుడు పవన్‌కల్యాణ్ 'వినోదం పంచడమే అంతిమలక్ష్యం కావాలి. ఆ ఉద్దేశం దెబ్బతినేలా సినిమా ఉండకూడద'ని స్పష్టంగా చెప్పారు.



సైద్ధాంతిక విభేదాలు ఉన్నా వాటిని పక్కనపెట్టి ప్రకాశ్‌రాజ్‌తో కలిసి నటించారు పవన్‌కల్యాణ్. సిద్ధాంతాలపై పోరాటమే తప్ప, వ్యక్తిగతంగా ఆయన ఎవ్వరినీ లక్ష్యంగా చేసుకోరు. ఇందులోని సంభాషణలు హీరోయిజాన్ని ఆవిష్కరించేలా ఉంటాయే తప్ప, ఎవ్వరినీ తక్కువ చేసేలా ఉండవు. పవన్‌కల్యాణ్‌కు అన్ని పార్టీల్లోనూ అభిమానులు ఉన్నారు. ఓట్లు ఎవరికి వేసినా సినిమా అంటే ఈయన దగ్గరికే వస్తారు. అభిమానులు కూడా చాలా మంది ఆయన వ్యక్తిత్వాన్నే అనుసరిస్తూ 'మాకు సినిమాలో రాజకీయాలు వద్దు, మాకు వినోదమే కావాలి' అన్నారు. అభిమానులు పవన్‌కల్యాణ్ స్టైల్‌ని, ఆయన స్వాగ్‌ని మాత్రమే కాదు, ఆయన సిద్ధాంతాల్నీ అనుసరిస్తున్నందుకు వాళ్లకు హ్యాట్సాఫ్ చెప్పాలి. ఇందులో ఒక్క వ్యక్తిని, వర్గాన్ని, పార్టీని కానీ తక్కువ చేసేలా సంభాషణలు ఉండవు. ప్రతి ఒక్కరూ ఆస్వాదించేలా సినిమా ఉంటుంది" అన్నారు హరీష్‌శంకర్.

# వెడ్డింగ్ ఆఫ్ విరోష్.. ఈరోజు నుంచే మొదలు..

అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన క్షణాలు మరికొన్ని గంటల్లో రానున్నాయి. విజయ్ , రష్మిక వివాహబంధంలోకి అడుగుపెట్టనున్నారు. ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్ వేదికగా వీరి పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెండు కుటుంబాలు, బంధువులు, స్నేహితులు ఉదయ్‌పూర్ చేరుకున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వీరిద్దరూ పంచుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.స్విమ్మింగ్ పూల్ ఫొటోను విజయ్ పంచుకున్నారు. ఇక డైనింగ్ టేబుల్‌పై గ్రీన్ థీమ్‌తో ఉన్న డిన్నర్ మెనూ ఫొటోను రష్మిక షేర్ చేశారు. దానిపై విరోష్ అని రాసి ఉండడం ఆకట్టుకుంది. నేటి నుంచి వీరి పెళ్లి వేడుకలు ప్రారంభం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈరోజు సంగీత్, మెహందీ వేడుక, రేపు హల్దీ, ఫిబ్రవరి 26న వివాహం జరగనున్నట్లు సమాచారం. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్ హోటల్ వీరి పెళ్లికి వేదిక కానున్నట్లు తెలుస్తోంది. కేవలం 100 మాత్రమే హాజరవుతున్నారని సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి.



Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131